ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -101 పేజీలు - 08 మంగళవారం 22 జూలై 2025



# భారత ఉప రాష్ట్రపతి ధన్కర్ రాజీనామా

**అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్**

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ**

**పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే నిర్ణయం**

న్యూఢిల్లీ : **జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్(74) రాజీనామా చేశారు. తన పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అనారోగ్య కారణాలతో, వైద్య సూచనల మేరకు రాజీనామా చేస్తున్నట్టు అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే నిర్ణయం ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించారు. **మిగతాది 2లో...**

# 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే టార్గెట్

## 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సమీక్ష

**అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**

**ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం**



అమరావతి, **జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సోమవారం నాడు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు. **మిగతాది 2లో...**

# బెట్టింగ్ స్టార్లకు ఈడీ నోటీసులు!

**రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!**

**బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన కేసులో నోటీసులు**

**విచారణకు హాజరు కావాలంటూ తేదీలు ఖరారు**

**జులై 23న రావాలని రానా దగ్గుబాటికి పిలుపు**


2లో.

# సభాపర్వంలో సెగలు

**పార్లమెంట్‌లో భగ్గుమన్న ప్రతిపక్షాల నిరసనలు..**

**ప్రతిపక్ష నేతగా మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదు : రాహుల్**

**జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసనకు 200 మంది సంతకాలు**

న్యూఢిల్లీ **జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలి రోజే వాడీ వేడీగా జరిగాయి. ఇటు అధికార పక్షం, అటు ప్రతిపక్షాలు ప్రతి నిధులు పరస్పరం నినాదానాలతో హెరెత్తించారు. 'ఆపరేషన్ సిందూర్', ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ఎంత వారించినా వాళ్లు నిరసనకు దిగడంతో లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. సోమవారం లోక్‌సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సిందూర్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. భారత్, పాక్‌ల మధ్య యుద్ధాన్ని నేను ఆపాను అంటూ ట్రంప్ ప్రగల్భాలు పలకడంపై మోడీ సభా వేదికగా వివరించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. **మిగతాది 2లో...**




2లో.

# అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పేర్ని నాని!

**రప్పా రప్పా కాదు...**

**రాత్రికి రాత్రి చేసేయాలన్న పేర్ని నాని**

**రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు**

**ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ పై**

**విచారణను రేపటికి వాయిదా వేసిన హైకోర్టు**

# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

గత నెలలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన అచ్యుతానందన్

2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేసిన అచ్యుతానందన్

2016 వరకు అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్


2లో.

# గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ రాయలసీమకు చేసిందేమీ లేదు.

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.**


2లో.

# దిగొచ్చిన ప్రభుత్వం

## 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' జీవోను నిలుపుదల చేసిన ప్రభుత్వం

**ఆదివాసీల ఆందోళనలు నివృత్తి చేసే వరకు జీవో అమలు నిలిపి ఉంచాలన్న ప్రభుత్వం**

అమరావతి, **జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. **మిగతాది 2లో...**



# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

**క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు విడుదల**

అమరావతి, **జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**
గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు,**మిగతాది 2లో...**



# బెట్టింగ్ స్టార్లకు ఈడీ నోటీసులు!

## రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

అమరావతి, **జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**

బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఈడీ పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు ఇచ్చింది. విచారణకు హాజరు కావాలంటూ వారికి తేదీలను ఖరారు చేసింది.జులై 23న రానా దగ్గుబాటి, 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది.బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది.నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365 తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదంగా మారింది. వీరి ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకోవడంతో పాటు కొంతమంది ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ యాప్‌ల ద్వారా నిర్వాహకులు కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి.

## కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

అమరావతి, **జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**

కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూశారు. గత నెలలో గుండెపోటుతో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 101 సంవత్సరాలు.అచ్యుతానందన్ 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎం వ్యవస్థాపకుల్లో అచ్యుతానందన్ ఒకరు. 1967 నుంచి 2016 వరకు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు.

అచ్యుతానందన్ 1923 అక్టోబర్ 20న కేరళలోని అలప్పుజలో జన్మించారు. వెనుకబడిన నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. వివిధ ఫ్యాక్టరీల్లో పని చేస్తూ కార్మిక ఉద్యమంలోకి అడుగు పెట్టారు. స్వాతంత్ర్యానికి ముందు ట్రావెన్‌కోర్ రాష్ట్రంలో భూస్వాములపై పోరాటం చేసి జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.

## గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్

# రాయలసీమకు చేసిందేమీ లేదు.

**బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం.**

**ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం.**

**అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమిపాలన.**

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.**

**నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం దుద్యాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్వామి.**





**నంద్యాల** అమరావతి, **జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**

బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం దుద్యాలలో నిర్వహించిన "సుపరి పాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యతో కలిసి ఆయన గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ…గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమకు ఏ మాత్రం న్యాయం చేయలేదని విమర్శించారు. అభివృద్ధి పేరుతో చూపించినది ఎడారి పరిస్థితి మాత్రమేనని, కూటమి ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును పూర్తిచేసి రాయలసీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. పులివెందులకు సైతం నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ క్రమంగా అమలు చేస్తోందని చెప్పారు. పింఛన్లు పెంచాం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి ప్రకటించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే కూటమి పాలనా ధ్యేయమని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి స్పష్టం చేశారు.

# సభాపర్వంలో సెగలు

(మొదటి పేజీ తరువాయి)

అయితే.. స్పీకర్ ఓం బిర్లా తరు వాత చర్చల్లో అందుకు అను మతి స్తానంటూ చెప్పారు. అయినా సరే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్‌పీ, సీపీఐ(ఎం), సీపీఐ, ఎన్‌సీపీ తదితర ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు ప్రధాని మాట్లాడాల్సిందే నని పట్టుబట్టారు. సభ మొదలైన కాసేపటికే మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతి పక్షాలు పట్టువీడకపోవడంతో సభ సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది. తరువాత ప్రారంభమైన సభలో అదే పరిస్థితి కొనసాగడం తో చివరకు నేటికి సభను వాయిదా పడింది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళన మధ్య రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఏ అంశంపై అయినా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కిరణ్ రిజిజు మరింత వివరణ ఇస్తూ, మధ్యాహ్నం 2.30 గంటలకు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం ఉందని, ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంటే వాళ్లు (ప్రతిపక్ష ఎంపీలు) సభలో నిరసన తెలుపుతున్నారని, సమావేశాల తొలిరోజే ఇలా చేయడం సరికాదని అన్నారు.లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ తనను మాట్లాడనివ్వట్లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ సమావేశాల్లో అధికార పక్షం పక్షపాతంతో వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడటానికి అనుమతి ఇచ్చారని, తనకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. 'పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడేందుకు అనుమతి ఇచ్చారు. కానీ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నాతో సహా ప్రతిపక్ష సభ్యులను అనుమతించలేదు. ఇదో కొత్త తరహా విధానం. ప్రభుత్వం వైపు ఉన్న వాళ్లను మాట్లాడేందుకు అనుమతించినప్పుడు మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వడమే సంప్రదాయం. నేను లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు నాకు ఉంది. కానీ వారు నన్ను మాట్లాడనివ్వట్లేదు. అభిప్రాయాలను తెలియజేసే అవకాశం నాకు ఇవ్వట్లేదు' అని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావిస్తూ.. వాళ్లు చర్చించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతను కూడా మాట్లాడనీయాలని, ఆయన మాట్లాడేందుకు లేచినప్పుడు అనుతించాల్సి ఉంటుందని అన్నారు.

అవినీతికి పాల్పడిన అలహాబాద్ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మపై వేటుకు రంగం సిద్ధమైంది. భారీగా నోట్ల కట్టలు పట్టుబడిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై అభిశంసన తీర్మానాన్ని ఎంపీలు పెట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజునే పార్టీలకతీతంగా ఇరు సభల్లోని 200ల మంది తీర్మానంపై సంతకాలు చేశారు. అనంతరం ఆ పత్రాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అందజేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124, 217, 218 కింద జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానానికి బీజేడీ, కాంగ్రెస్, జేడీయూ, సీపీఐ(ఎం), ఎన్‌సీపీ తదితర పార్టీల ఎంపీలతో పాటు వివిధ పార్టీల సభ్యులు కూడా మద్దతు తెలిపారు. అభిశంసన తీర్మానంపై సంతకాలు చేసిన వాళ్లలో రవిశంకర్ ప్రసాద్, రాహుల్ గాంధీ, సుప్రియా సూలే, కెసి వేణుగోపాల్, .కె.రాధాకృష్ణన్ తదితరులు ఉన్నారు. రాజ్యసభలోనూ జస్టిస్ వర్మను తొలగించాలని తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. 50 మంది ఆయనను తొలగించాలని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కర్‌ను కోరారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.2027 నాటికి 2 గిగావాట్లు-, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు- చేయాలని ప్రణాళిక చేశారు.

గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు- సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆధారాలతోనే ఎంపి మిధున్ రెడ్డి అరెస్ట్

## జిల్లాకో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు -హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

శ్రీసత్యసాయి,అమరావతి, **జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**

అవనీతిపై ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఎంపి మిధున్ రెడ్డి అరెస్ట్ విషయంలో అన్ని ఆధారలతోనే ముందుకు వెళ్లామని అన్నారు. సోమవారం ఆమె శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్ గురించి మాట్లాడారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని అన్నారు. న్యాయస్థానానికి సరైన ఆధారాలు ఇవ్వకపోతే రిమాండ్‌కు ఇవ్వరు కదా అని అన్నారు. ప్రొసీజర్ యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పీఎస్ ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని తెలిపారు. రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గం, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటున్నట్లు- వివరించారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. ఒక ఎంపీని అరెస్ట్ చేయాలంటే అన్ని ఆధారాలు ఉంటే తప్ప అరెస్టు చేయమన్నారు. పక్కా ఆధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు. అక్రమ అరెస్ట్ అంటే.. సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిందని ఆమె వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించి ఫైళ్ల దహనం కేసు, అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కేసులో ఇంకా విచారణ కొనసాగుతూనే ఉందని.. ఇంకా ముగిసిపోలేదని ఆమె అన్నారు. గండికోటలో బాలిక హత్య కేసుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో నిందితుడి పై క్లారిటీ వస్తుందని హోం మంత్రి తెలిపారు. ఇక గుహ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అని చెప్పి సాక్షి క్యాలెండర్ విడుదల చేసారు అన్నారు. అలాగే డిఫెన్స్ పరిశ్రమ మడకశిరలో రాబోతుందని ఆమె తెలిపారు. ఒక్క ఛాన్స్ అన్న పాపానికి 20 సంవత్సరాలు రాష్ట్రం వెనక్కి వెళ్లనుందని ఆమె గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నాడు- నేడు కార్యక్రమం అంతా పైన పటారం.. లోన లోటారంలా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఆ కార్యక్రమంపై విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఆమె అన్నారు.

# భారత ఉప రాష్ట్రపతి ధన్కర్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

తన పదవీ కాలంలో మద్దతుగా నిలిచినందుకు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, పార్లమెంటు సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నట్టు వివరించారు. దేశ ఉజ్వల భవిష్యత్తుపై చాలా విశ్వాసం ఉన్నదని జగదీప్ ధన్కర్ తన రాజీనామా లేఖలో వివరించారు. ఈ మేరకు భారత ఉపరాష్ట్రపతి ఎక్స్ ఖాతా.. రాష్ట్రపతికి ఆయన పంపిన లేఖను పోస్ట్ చేసింది. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే ధన్కర్.. తన పదవికి రాజీనామా చేయటం గమనార్హం.

జగదీప్ ధన్కర్.. 2022, ఆగస్టు 11న భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 2027 వరకు ఆయన పదవీ కాలం ఉన్నప్పటికీ.. దానికి రెండేండ్ల ముందే రాజీనామా చేశారు. ఆయన అంతకముందు 1990-91 మధ్య కేంద్ర మంత్రిగా పని చేశారు. 2019-22 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఆయన సేవలందించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఉన్న సమయంలో ఆయనకు, అక్కడి మమతా బెనర్జీ సర్కారు మధ్య తరచూ విభేదాలు తలెత్తాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గవర్నర్‌గా జగదీప్ ధన్కర్‌ను నియమించి కావాలనే రాజకీయాలు చేస్తోందన్న విమర్శలు ఆ మధ్య ప్రతిపక్షాల నుంచి వెల్లువెత్తాయి. అయితే గవర్నర్‌గా ఉన్న ఆయనను.. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలో గల ఎన్డీయే ప్రభుత్వం ఉపరాష్ట్రపతిని చేయటం గమనార్హం. ఉపరాష్ట్రపతిగా ఉన్న ఆయన.. రాజ్యసభ ఛైర్మెన్‌గా కూడా పని చేశారు. సభలో ఆయన వ్యవహారశైలిపై ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా పలు సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేశారు. బీజేపీకి అనుకూలంగా ఆయన వ్యవహారముండేదని విమర్శలూ వారి నుంచి వచ్చాయి.

# దిగొచ్చిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!

## 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే టార్గెట్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.ఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

ప్రజా రిపబ్లిక్

మంగళవారం 22 జూలై 2025

# రోజు ప్రమాదాలు జరుగుతున్నా.. గుంతలు పడ్డ రోడ్డుపై స్పందించని రహదారుల శాఖ అధికారులు.

### పన్నులు చెల్లించడం ఒక్కరోజు ఆలస్యమైతే ఫైన్లు వేస్తారు.ఏళ్లు గడుస్తున్నా..రోడ్డు మరమ్మత్తులు చేయరా?

**కర్నూలు ప్రతినిధి జూలై 21 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా కేంద్రానికి ముఖద్వారమైన నందికొట్కూరు రోడ్డుపై వర్షం వస్తే ఏ గుంత ఎక్కడుందో తెలియక స్కూటర్లు,ఆటోలో పై వెళ్లే ప్రయాణికులు ప్రమాదాలకు గురై కాళ్లు చేతులు విరిగి గాయాలై ఆసుపత్రుల పాలవుతున్నా ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజానాట్యమండలి నాయకులు డి. సుబ్బారాయుడు,స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధి పి సి హెచ్ దస్తగిరి, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి విమర్శించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు సోమవారం ఉదయం పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం స్థానికులతో కలిసి నందికొట్కూరు రోడ్డుపై పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ గుడి సమీపంలో 30 ఏళ్ల క్రితం నాటి మోరి (కల్వర్టు) శిథిలమైది. ఇరుకు రోడ్డు..వర్షం వస్తే ఏ గుంత ఎక్కడుందో తెలియక శివారు కాలనీలు,





గ్రామాల ప్రజలు ప్రమాదాలకు గురై నరకం అనుభవిస్తున్నారు. ఇంటి పన్నులు.. రోడ్డు టాక్స్ లు చెల్లించడం ఒక్కరోజు ఆలస్యమైతే జరిమానాలు విధిస్తున్నారు. రోడ్లు గుంతలు పడి ఏళ్లు గడుస్తున్నా మరమ్మత్తులు చేయని అధికారులు ప్రజలకు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం వహించారు. కూటమి ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గత ప్రభుత్వం లాగానే ప్రజలు బుద్ధి చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గుంతలు ఉన్న రోడ్ల ఫోటోలను కలెక్టర్ కు చూపించి, అర్జీ ఇచ్చారు. ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి తొందర్లో మరమ్మత్తులు చేయాలని కోరగా ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి రోడ్డు మరమ్మతులు చేయిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో బి .నాగేంద్ర, ఎస్. మాలిక్ బాష,ఏ .ఆంజనేయులు గౌడ్, గోపాల్,హనుమాన్ జి పాల్గొన్నారు.

# కర్నూలు కలెక్టర్ డిపార్ట్మెంట్లో జరుగుతున్న అవినీతి అరికట్టండి

### పొలిటికల్ నియామలకు అవకాశం ఇవ్వకండి,,, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్

**ఓర్వకల్లు ప్రతినిధి, ( రిపబ్లిక్ న్యూస్ జులై 21)**

సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్ కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో రెవెన్యూ విభాగంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ తోపాటు రైతు సంఘం సహాయ కార్యదర్శి ఏ కృష్ణ, కోటకొండ సూరి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న, పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్ లో అవినీతిని పూర్తిగా ప్రక్షాళన చేయాలని కలెక్టర్ ను కోరారు రాజకీయ నాయకుల నియామకాలకు అవకాశం ఇవ్వడం వలన అవినీతి యదేచ్ఛగా జరుగుతుంన్నది, గ్రామ సర్వేయర్ నుండి మొదలుకొని వీఆర్వో ఆర్ఐ తాసిల్దార్ వరకు విచ్చలవిడిగా బడుగు బలహీన వర్గాల రైతుల నుండి ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, పంటలు లేవు రైతుల పరిస్థితి బాగాలేదు అయినా కనికరము లేని రెవెన్యూ అధికారులు జిలగల్లాగా పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఉదాహరణకు ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో తలారి వసంత అనే రైతుకు 40 సెంట్లు భూమి ఆన్లైన్లో ఎక్కించడం కోసం మూడుసార్లు రిజెక్ట్ చేశారు దీని వెనకాల ఉన్న రహస్యం ఏమిటి, అదే గ్రామంలో ఆన్లైన్లో సమస్యలు ఎన్నో



ఉన్నారు రైతులు చెప్పడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు అని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు విచారణ చేస్తే అనేక విషయాలు బయటకు వస్తాయని ఆయన అన్నారు, వీటితోపాటు గా అనేక భూ సమస్యలు ప్లాట్ లలో వీఆర్ఓ మహబూబ్ బాషా విశాలవిడిగా అవినీతికి పాల్పడుతూ ఉన్నారని అన్నారు, అనర్హులైన వారికి ఎందరికో మాజీ తాసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి పట్టాలు ఇచ్చినట్లు తెలుస్తుంది ఏపీ సీడ్స్ లో పనిచేస్తే అధికారులు అనరులైనప్పటికీ ఇచ్చారని తెలిసింది కురువ జయన్న ఇంటి వెనకాల 18 మంది దగ్గర 53 వేలు చొప్పున డబ్బులు వసూలు చేసుకున్నాడని, అదేవిధంగా మీదిదేముల వీఆర్వో గా పని చేసినప్పుడు ఏపీ ఐఐ సిలో పోయిన భూములు పేదవారికి నష్టపరిహారం ఇవ్వకుండా వారి భూములు అయినప్పటికీ వీఆర్వో ఇతర పెద్దలు కలిసి పంపిణీ చేసుకున్నారని అది మనసులో పెట్టుకొని ఇప్పుడు జరిగిన హత్య కూడా ఇది ఒక భాగమని ప్రజలందరూ కూడా చెప్పుకుంటున్నారు పేపర్లో కూడా వార్త వచ్చింది. వీఆర్వో మహబూబ్ బాషా పై ఒక సమగ్రమైన దర్యాప్తు చేయమని విజ్ఞప్తి చేశారు, వస్తున్న ఆదాయం ఎంత అతనికి ఉన్న ఆస్తి ఎంత వీటిపై విచారణ చేస్తే తెలుస్తుంది అని అన్నారు, అదేవిధంగా కల్లూరు మండలం చెట్ల మల్లాపురం గ్రామంలో శివప్రసాద్ అనే వ్యక్తి భూమిని ఆన్లైన్ చేయడం కోసం లక్ష, రూపాయలు డిమాండ్ చేసి కొంత అమౌంట్ తీసుకున్నట్లు సమాచారం ఉంది, అదేవిధంగా కోడుమూరు మండలం, పాలకుర్తిగ్రామంలో ఉగాది గిడ్డయ్య అనే రైతుకు 70 సెంట్లు భూమి ఉంది ఆ భూమిని సర్వే చేయించడం కోసం నాలుగు నెలలుగా గ్రామ సర్వేయర్ చుట్టూ తిరుగుతున్న సర్వే రిపోర్ట్ ఇవ్వలేదు దానికి కారణం సెంటుకు 500 చొప్పున 35 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కనుక ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గ్రామాల్లో జరుగుతున్న అవినీతిపై సమగ్రమైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు సామాన్య ప్రజలను రైతులను రెవెన్యూ అధికారులు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు ,ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే అవినీతికి పాల్పడి రైతులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నవ్యని ఆదేశించారు

# ఫేక్ ఆర్సీలు, ఫేక్ డాక్యుమెంట్లు తయారు చేస్తున్న 4 గురు నిందితులు అరెస్టు.

### రెండు కార్లు,పలు వస్తువులు స్వాదినం -కె.బాబు ప్రసాద్,కర్నూలు డిఎస్పీ





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 21)**

కర్నూలు జిల్లా,గూడూరు గ్రామాణికి చెందిన తెలుగు చంద్ర కుమార్,చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఎపి-40-%DM%-5620 అను నంబర్ గల తన వాహనంపై చేరుకొని,పార్కింగ్ చేశాడు.ఈ నేపథ్యంలో వాహనంను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు పిర్యాదు చేశాడు.అతని పిర్యాదు మేరకు కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో జూన్,18వ తేదీన కేసు నమోదు చేయడం జరిగింది.కేసు దర్యాప్తులో భాగంగా షేక్ బాబా ఫక్రుద్దీన్, షాకీర్ బాషా, షేక్ దాదాపీరాలను అరెస్ట్ చేసి వారి నుండి 23 మోటార్ సైకిళ్ళు,ఒక ఆటో స్వాదినం చేసుకున్నారు.అదే కేసులో పరారిలో ఉన్న నంద్యాల జిల్లాకు చెందిన సుభాన్,షాపీరాలను మూడవ పట్టణ సిఐ శేషయ్య,సిబ్బందితో కలిసి సోమవారం నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్,మధులోక్ బార్ వద్ద అరెస్ట్ చేయడం జరిగింది.ఈ సందర్బంగా నిందుతులను విచారణ చేయగా... ప్రధాన నిందుతుడు నంద్యాల టౌన్, ఫాతిమా నగర్ కు చెందిన షేక్ షాపిర్ బాషా నకిలీ ఆర్ సిలు,సర్టిఫికెట్ లు,ఎన్ ఓసిలు తయారుచేసినట్లు గుర్తించడం జరిగిందని అన్నారు.ఇందులో ప్రత్యేక నిఘా సారించడం ఈ ముతా వ్యవహారం వెలుగులోకి వచ్చింది.ఇందులో షేక్ షఫీర్ బాషాతోపాటు,కర్నూలు నగరం,రెవిన్యూ కాలనికి చెందిన వ్యక్తి, డోన్,ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పెనుగొండ సూరప్ప, నంద్యాల టౌన్,బాల్కొండ హోల్ కు చెందిన షేక్ సుభాన్ లను అరెస్ట్ చేశారు.ఈ సందర్బంగా సోమవారం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ శేషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి కర్నూలు డిఎస్పీ కె.బాబు ప్రసాద్ హాజరై వివరాలు వెల్లడించారు. ప్రధాన నిందుతుడు షాపిర్ బాషా టాయోటా-ఎపి -03-ఎపి-0999,హొండా సిటీ -%TS-09-ER%-3060 అను వాహనాలలో కంప్యూటర్ సదుపాయం, నెట్ సదుపాయం ఏర్పాటుచేసుకుని నకిలీ ఆర్ సిలు,సర్టిఫికెట్ లు,ఎన్ ఓసిలు తయారుచేసి ప్రజలకు అమ్మకాలు జరిపినట్లు చెప్పారు.షాపిర్ బాషాకు మధ్యవర్థులుగా పెనుగొండ సూరప్ప,షేక్ సుభాన్ లు వ్యవహరిస్తూ ప్రజల నుండి ఆర్డర్ లు సేకరించడం,అమ్మకాలు జరపడం వారి కర్తవ్యం అని చెప్పారు.ఈ ప్రకారంగా డి.సుధీర్ బాబుకు 150 నకిలీ ఆర్.సిలు,పోలీస్ ఎన్ ఓసిలు అందచేశాడు.పెనుగొండ సూరప్పకు 500 నకిలీ సర్టిఫికెట్ లు అందచేశాడు. అదేవిదంగా షేక్ సుభాన్ 50 నకిలీ ఆర్.సిలు అందచేశాడు.ప్రక్రియలో భాగంగా పేస్ బుక్ ద్వారా పివిసి చీప్ కార్డ్స్ అవైలబుల్ హియర్ అని ప్రకటనతో ప్రచారం చేసుకున్నాడు.ఆ ప్రచారంలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు,ఢిల్లీ, మహారాష్ట్ర, పుదుచ్చేరి,కేరళ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్,ఒరిస్సా,గుజరాత్ రాష్ట్రాలకు సైతం వీటిని పంపిణీ చేశారన్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.వీరి




నుండి రెండు నకిలీ ఎన్ ఓసిలు,18 నకిలీ ట్రేడ్ ఐటిఐ సర్టిఫికెట్ లు,రెండు నకిలీ ఆర్ సిలు,రూ. 12500 నకిలీ కరెన్సీ,ఒక ల్యాప్ ట్యాప్,ఒక ఎల్ జి మానిటర్,ఒక ఐ బాల్ సిపియు,ఒక కార్డు ప్రింటర్,ఒక ఎప్సన్ ప్రింటర్, ఒక సీల్,ఒక నకిలి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,150 ఎం టి పివిసి చీప్ కార్డ్స్,220 వివిధ రాష్ట్రాల నకిలీ ఆర్ సిలు,రెండు హార్డ్ డిస్క్ లు స్వాధీనం చేసుకున్నారు.అలాగే

వీరి ద్వారా పొందిన ఆర్ సిలు,సర్టిఫికెట్ లు,పోలీస్ ఎన్ ఓసిలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు ప్రారంభిస్తామని డిఎస్పీ తెలిపారు.కేసు చేదనలో కృషి చేసిన సిఐ పి.శేషయ్య, నాగశేఖర్,ఎస్ ఐలు చంద్ర,మల్లికార్జున, అంజనప్ప,రెహమాన్,సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు,జె.శేఖర్, చంద్రబాబు నాయుడు,కిరణ్ కుమార్, కానిస్టేబుళ్లు మహేష్,పరమేశ్వరుడు, వీరబాబులను డిఎస్పీ అభిందించారు.

# 15 వ ఆర్థిక సంవత్సరం నిధులను కేటాయించాలని కలెక్టర్ కు వినతి

**కర్నూలు ప్రతినిధి జూలై 21 (రిపబ్లిక్ న్యూస్ )**



కర్నూల్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి రంజిత్ భాష వినతి పత్రం అందించిన ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి మరియు జిల్లా సర్పంచులు15 వ ఆర్థిక సంవత్సరం నిధులను కేటాయించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష ను కోరిన సర్పంచులు.. గ్రామాల అభివృద్ధికి నిధులు లేక మౌలిక సదుపాయాలు కల్పించలేక పోతున్నామని తెలిపారు. గ్రామాలలో కనీసం డ్రైనేజీలు, రోడ్లు, త్రాగునీటి సమస్యను తీర్చలేక పోతున్నామని అన్నారు.సర్పంచులకు తమ మద్దతు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు మరియు జిల్లా కమిటి సభ్యులు, జడ్పిటిసి లు, కన్వీనర్లు,ఎంపీపీ లు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్?సిపి నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులు, బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు శ్రమించి పథకాలతో రావాలి

### వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు

**కర్నూలు ప్రతినిధి జులై 21 (రిపబ్లిక్ న్యూస్)**



క్రీడాకారులు నిరంతరం శ్రమిస్తే జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పథకాలు వస్తాయని రాయలసీమ యూనివర్సిటీ వీసీ, క్లస్టర్ యూనివర్సిటీ ఇన్చార్జి వీసీ ఆచార్య వి. వెంకట బసవరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం క్లస్టర్ యూనివర్సిటీ, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కాలేజీ ద్వితీయ బీఎస్సీ విద్యార్థి వై. మహేష్ వీసీ ఆచార్య వి. వెంకట బసరావును కలిసి నేటి నుండి నేపాల్ లో జరిగే అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు బయలుదేరారు. వీసీ క్రీడాకారుడిని అభినందించి, అనంతరం మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీలలో మంచి క్రీడా ప్రతిభ కనపర చి మన భారత దేశానికి పథకాలు తీసుకురావాలని దాని ద్వారా మన రాష్ట్రానికి, క్లస్టర్ విశ్వవిద్యాలయానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అదేవిధంగా ప్రతి క్రీడాకారుడికి పోటీలు ప్రారంభమయ్యే సమయంలో తీవ్రమైన ఒత్తిడి ఉంటుందన్నారు. ఒత్తిడిని జయిస్తే విజయం తద్యమన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలకు ప్రోత్సాహకాలు ఎక్కువ ఉన్నాయని వాటిని ఉపయోగించుకొని పథకాలు సాధించి, క్రీడాకారుల కోటలో ఉద్యోగాలు పొందాలని సూచించారు.వై. మహేష్ 82 నుండి 85 కేజీల విభాగంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వీరు అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటున్నారని తెలియజేశారు.రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య విజయ్ కుమార్ నాయుడు, ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి, క్లస్టర్ యూనివర్సిటీ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంపు హర్షణీయం

### కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష

**కర్నూల్ లో ప్రతినిధి జూలై 21 (రిపబ్లిక్ న్యూస్)**



రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలలుగా మున్సిపల్ నాన్-పిహెచ్ వర్కర్లు చేపట్టిన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మూడు కేటగిరీల ఉద్యోగులకు మూడు వేల రూపాయల వేతనాన్ని పెంచుతూ సోమవారం జీవో నెంబర్ 124 జారీ చేయడం హర్షించదగ్గ విషయమని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం కార్మికుల ఆశించిన స్థాయిలో పెంచకపోయినప్పటి, భవిష్యత్తులో తప్పనిసరిగా పెంచాలని కోరారు. అలాగే కార్మికుల ఇతర డిమాండ్లను సైతం ప్రభుత్వం పరిష్కరిచాలని శ్రీహర్ష పేర్కొన్నారు.

# గురుకుల,సాంఘిక సంక్షేమ హాస్టళ్లు సమస్యలను పరిష్కరించాలి

### పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్




**కర్నూలు ప్రతినిధి జులై 21 (రిపబ్లిక్ న్యూస్ )**

. ఉమ్మడి జిల్లాలో గురుకులాలు మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్లు లో సమస్యలు పరిష్కారించాలిని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయులు కి పిడిఎసు రాష్ట్ర కార్యదర్శి రాజేష్, డీఏసు స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి శరత్ కుమార్ వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర మంత్రి వర్యులు నంద్యాల జిల్లాలో సాంఘిక సంక్షేమ రివ్యూ మీటింగ్ వచ్చిన సందర్భంగా ఆయనకు తెలియజేయడం జరిగింది.ఉమ్మడి జిల్లాలో కొన్ని చోట్ల గురుకులలో మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో భవనాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో నిత్యం వలసల ప్రాంతం ఇక్కడ విద్యార్థులను చదివించడానికి తల్లిదండ్రులు ఎన్నో అవస్థలు పడుతున్నారు ఇక్కడ మాత్రం సీట్లు దొరకడం లేదు సీట్లు సంఖ్య పెంచాలి అన్నారు. అలాగే కొన్ని చోట్ల గురుకులలో ఉపాధ్యాయుల కొరత ఉంది , ప్రహరీ గోడ లేకపోవడం వలన విద్యార్థులు బయటికి వెళు తున్నారు.హాస్టళ్లు అయితే అద్దె భవనాల్లో కొనసాగుతుంది అన్నారు. హాస్టళ్లు విద్యార్థులకు మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభి, నవీన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కాదంబారి టౌన్షిప్ లో కనీస మౌలిక వసతులు కల్పించాలి



**కర్నూలు ప్రతినిధి జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** కాదంబారి టౌన్షిప్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి. ఎం మధు మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం కర్నూల్ నగరంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కాదంబారి టౌన్షిప్లో డ్రైనేజ్ సమస్య చాలా తీవ్రంగా ఉందని డ్రైనేజ్ నీరులు ప్రతి ఇంటి ముందు ఆగి ఉన్నాయని దీనివల్ల దుర్వాసన దోమలు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. కాలనీలో నుంచి హైవే రోడ్డు గుంతల మయంగా మారిందని ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని స్థితి ఏర్పడిందన్నారు. చాలాసార్లు స్త్రీలు పిల్లలు కిందపడి ప్రమాదానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు విస్తీర్ణ పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. తమ కాలనీనీ ఎమ్మెల్యే సందర్శించాలని కోరారు. ఎమ్మెల్యే తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో.. వైస్ ప్రెసిడెంట్ జగన్మోహన్, సురేష్ బాబు, రంగయ్య రాముడు,రామ్మూర్తి,రోషన్ కుమార్, లక్ష్మీనారాయణ, రవి కృష్ణ కుమార్, ఇంతియాజ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డకు న్యాయం చేయమంటే
# అర్ధరాత్రి హౌస్ అరెస్ట్ చేస్తారా

**రాష్ట్రంలో నడుస్తున్నది నారా పాలన కాదు నరకాసుని పాలన**

**దళితులు అంటే కూటమి నేతలకు ఎందుకు అంత చిన్నచూపు**

**వైసీపీ నేతల విమర్శలు**



**అనంతపురం, క్రైమ్, జులై 21 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా పర్యటనకు విచ్చేసిన హోంమంత్రి అనిత అత్యాచారానికి గురై బిడ్డకు జన్మనిచ్చిన ఆడబిడ్డకు న్యాయం చేయమంటే వైసీపీ నేతలను అర్ధరాత్రి హౌస్ అరెస్ట్ చేస్తారా అని వైసీపీ నేతలు ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు, దౌర్జన్యాలు,అక్రమ అరెస్టులు నిత్యకృత్యం అయ్యాయని విమర్శించారు.రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైసీపీలో ముఖ్య నేతలను టార్గెట్ చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్యాన్నీ ఖునీచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని,మైనర్ బాలిక అత్యాచారానికి గురై ప్రసవిస్తే బాలికను పరామర్శించేందుకు వైసీపీ నేతలు వెళ్తే పోలీసుల ద్వారా అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.బాధిత బాలికకు న్యాయం చేయాలని హోంమంత్రి అనితను ప్రశ్నిస్తారన్న భయంతో వైసీపీ ఎస్సి సెల్ నేతలను అర్ధరాత్రి అక్రమంగా గృహ నిర్బంధం చేయడం, అప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిలదీసే ప్రయత్నం చేస్తే అక్రమ అరెస్ట్ చేస్తారా అని,ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేసే హక్కు కూడా రాష్టంలో లేదా అని ఆయన ప్రశ్నించారు.పార్టీ కార్యక్రమం కోసం మడకశిరకు వచ్చిన హోంమంత్రి అనిత మైనర్ దళిత బాలికను పరామర్శించేందుకు అనంతపురం రాలేరా అని ప్రశ్నించారు.అదే విధంగా ఎలాంటి ఆధారాలు లేకున్నా ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడం కూటమి నేతల కక్షసాధింపులో భాగంగానే అని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్నవారిని అక్రమంగా అరెస్ట్ చేస్తూ మానసికంగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని,ఇలాంటి ఎన్ని కేసులు పెట్టినా వైసీపీ శ్రేణులు భయపడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు.

వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నడుస్తున్నది నారా పాలన కాదని నరకాసుని పాలన అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల బాగోగులు పట్టించుకోకుండా నిత్యం నిర్బంధాలు,అరాచకాలతో కాలం గడుపుతు న్నారన్నారు. దళిత మైనర్ బాలికకు న్యాయం చేయమనడం తప్పు అన్నట్లు అర్ధరాత్రి వైసీపీ నేతలను గృహ నిర్బంధం చేయడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులు ఇండియన్ ఫిడల్ కోడ్ కాపాడాలని సూచించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కాదు విష కూటమి ప్రభుత్వ పాలన నడుస్తోందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న తొలి అడుగు కార్యక్రమం అపార్టీకి చివరి అడుగుగా నిలుస్తోందని హెచ్చరించారు.మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా రెడ్ బుక్కులో పేజీలు మీ పెన్నులు ఇంకు అయిపోవాల్సిందే మేము ఎప్పుడూ ప్రజల పక్షమే అని ఆయన స్పష్టం చేశారు.



ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులుల మాట్లాడుతూ దళితులు అంటే కూటమి నేతలకు ఎందుకు అంత చిన్నచూపు అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందని,ప్రశ్నిస్తున్న ఎస్సి సెల్ నేతలపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా గృహ నిర్బంధం చేస్తున్నారని విమర్శించారు.నగరంలో 36 మద్యం షాప్ లు కలిగిన ఎమ్మెల్యే కూడా అక్రమ మద్యం,నకిలీ మద్యం అని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.నిత్యం వారి మద్యం షాప్ లలో నకిలీ మద్యం అమ్మకాలతో అనారోగ్యంకు గురి అవుతున్న పేదలను ఆదుకోవాలని సూచించారు.సమావేశంలో బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు ఎద్దుల ఆమర్నాథ్ రెడ్డి,ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎగ్గుల శ్రీనివాసులు,కార్పొరేటర్లు శ్రీనివాసులు,ఇషాక్,కమల్ భూషణ్,రహంతుల్లా,వైసీపీ నాయకులు కాకర్ల శీనా,అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్

## 19 ద్విచక్ర వాహనాలు, లగేజీ ఆటో స్వాధీనం -డిఎస్పి వి. శ్రీనివాస రావు

**అనంతపురం, క్రైమ్ , జులై 21 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జల్సాల కోసం ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసే ఏడు మంది ముఠాను అనంతపురం పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు మేజర్లు, నలుగురు మైనర్లు ఉన్నారు. వీరి వద్ద నుంచి 19 లక్షలు విలువ చేసే 19 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి శ్రీనివాసరావు వెల్లడించారు. అనంతపురంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని నెలలుగా ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు గురవుతున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ఈ నేపథ్యంలోనే ఒక బృందంగా ఏర్పడి ద్విచక్ర వాహనాల దొంగలను పట్టుకున్నట్లు వెల్లడించారు. వీరిలో ప్రధాన నిందితుడు బైనేని యతేంద్ర... ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి... ఇతనిపై గతంలోనూ ద్విచక్ర వాహనాల దొంగతనాల విషయంలో ఎనిమిది కేసులు ఉన్నట్లు తెలిపారు. వీరంతా ఒక బృందంగా ఏర్పడి జల్సాల కోసం ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసేవారని విచారణలో తెలిసిందన్నారు. ముగ్గురు మేజర్లను రిమాండ్ కి పంపినట్లు డిఎస్పి వెల్లడించారు.

**అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం :**

గత కొద్ది నెలలుగా ద్విచక్ర వాహనాలు దొంగతనం కావడంతో ఎలాగైనా దొంగలను పట్టుకోవాలని సవాల్ గా స్వీకరించిన జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాస రావు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీకాంత్, ఎస్ ఐ సి.రుపేంద్ర బాబు సిబ్బందితో కలిసి



పక్కా రాబడిన సమాచారం మేరకు సోమవారం ఉదయం నాయక్ నగర్, రైల్వే గేట్ దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా .. ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ వైపు నుండి లగేజీ ఆటోలో ఏడుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా రావడం చూసి వారిని పట్టుకుని విచారించారు. విచారణలో భాగంగా ఏడుగురు వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి టూ టౌన్ నాలుగవ పోలీస్ స్టేషన్ పరిధిలో 19 ద్విచక్ర వాహనాలతో పాటు లగేజీ ఆటో దొంగతనం చేశారని ఒప్పుకోవడం జరిగింది. వారి వద్దనున్న 19 ద్విచక్ర వాహనాలను, లగేజీ ఆటోని రికవరీ చేసి అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని, వాటి విలువ దాదాపు 19 లక్షల రూపాయలు ఉంటుందని అర్బన్ డిఎస్పీ వి. శ్రీనివాస రావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

**జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ప్రశంస :**

ద్విచక్ర వాహనాలను, ఆటోను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను అందరినీ జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. అభినందించిన





వారిలో అర్బన్ డీఎస్పీ వి శ్రీనివాసరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీకాంత్, ఎస్ ఐ సి.రుపేంద్ర బాబు, హెడ్ కానిస్టేబుల్ ఎం.టి రాజశేఖర్ రావు, జె అమరేశ్వర రావు, కానిస్టేబుల్స్ జి. సుధాకర్, టి. అంజన్ కుమార్, వి. రామాంజనేయులు, బి. వన్నూరు స్వామి, శేఖర్, జి. షాషావలి,డి. రామకృష్ణ, పి. జి సురేష్, హోమ్ గార్డ్ శిక్షావలి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వి.శ్రీనివాస రావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీకాంత్, ఎస్ ఐ సి. రుపేంద్ర బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

## బాధిత మహిళ ఆవేదన

**అనంతపురం, క్రైమ్, జులై 21 ( రిపబ్లిక్ న్యూస్ )** కుందుర్పి మండలంలోని యనమల దొడ్డి గ్రామంలో ఉన్న వడ్డే కుమార్ ను ఉదయం 6 గంటలకు కూలి పనికి పిలుచుకొని పోయిన అర్ధగంటకే అదే గ్రామానికి చెందిన మంజునాథ్, శ్యామ్, జోగ హనుమంతప్ప, అను ముగ్గురు గత నెల30న సోమవారం కాంపౌండ్ లో బండలు పరచడానికి తోలుకొని పోయినారు. ఉదయం 6.30 గంటలకు శ్యామ్ అనే వ్యక్తి బైక్ వేసుకొని వచ్చి నీ భర్తకు వాయి ( ఫిట్స్ )వచ్చి చనిపోయాడు అని చెప్పాడు. వాయి వచ్చిందని నన్ను తోలుకొనిపోగా వెళ్ళి చూస్తే నా భర్త గోడకు ఆనుకుని ఉన్నాడు. వెంటనే ఆర్.ఎం.పి డాక్టర్ దగ్గరకు తీసుకుని వెళ్ళగా ఆయన ఆర్డిటి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళమని తెలియజేశానన్నారు. దీంతో ఆర్డీటి ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ చనిపోయారని డాక్టర్లు తెలిపారున్నారు.వాళ్లు ముగ్గురు కలిసి తన భర్తను హత్య చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వడ్డే కుమార్ (లేట్) భార్య వడ్డే త్రివేణి సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కు అర్జీని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా

వడ్డే త్రివేణి పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ...



కుందుర్పి మండలం యనమల దొడ్డి గ్రామంలో స్థానికంగా నివాసమున్న వడ్డే త్రివేణి భర్త వడ్డే కుమార్ ను అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు తమ పై కక్షగట్టితన భర్తని ఉద్దేశపూర్వకంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ముగ్గురు వ్యక్తులు పథకం ప్రకారం కూలి పనికి రమ్మని నమ్మబలికి పిలుచుకుపోయిన వ్యక్తులు కాసేపటికి తన భర్త పని చేస్తూ ఫిట్స్ వచ్చి స్పృహ కోల్పోయాడని, తనను తీసుకొని తన భర్త దగ్గరకు శ్యామ్ అనే వ్యక్తి తోలుకపోగా నా భర్త అక్కడ వికతజీవిగా పడి ఉండడం చూసి గుండెలు బాధేలా ఏడుస్తూ తన భర్తను ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి తోలుకొని పోగా ఆర్డిటి హాస్పిటల్ కి పొమ్మని తెలియజేశారన్నారు. ఆర్డిటి ఆసుపత్రికి తన భర్తను తీసుకొని పోగా అక్కడ వైద్యులు ఇతను (కుమార్ ) చనిపోయాడని తెలిపారన్నారు. తన భర్తను కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లామన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు పోస్ట్ మార్టం చేశారని తెలిపారు.

ఇంకా పోస్ట్ మార్టం నివేదిక రాలేదని ఆమె తెలియజేశారు. అయితే ముగ్గురు ఆడపిల్లలు ఉన్న నాకు





కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్న తన భర్త చనిపోవారని, ఇక నాకు,నాపిల్లలకు దిక్కెవరని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఏ ఒక్కరూ నాకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన ప్రాపాన పోలేదన్నారు. నా భర్తను హత్య చేసిన వారిపై కుందుర్పి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు సదరు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి ఉండగా ... పోస్ట్ మార్టం నివేదిక ప్రకారం కేసు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తామని కుందుర్పి పోలీసులు తెలపడంతో బాధిత మహిళ దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. దాదాపుగా తన భర్తను చంపి 20 రోజులు పైన కావస్తున్నా నిందితులపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కు బాధిత మహిళ ఫిర్యాదు చేయడం జరిగింది. జాయింట్ కలెక్టర్ సంబంధిత కేసును జిల్లా ఎస్పీ కు బదిలీ చేశారని ఆమె తెలిపారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ బాధిత మహిళకు ఏ మేరకు న్యాయం చేస్తారనేది వేచి చూడాల్సిందే.

# బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ గా చింతా నాగేశ్వరరావు



**బండి ఆత్మకూరు, జులై 21, (రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన చింతా నాగేశ్వర రావును నియమిస్తు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాపై నమ్మకం నుంచి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించిన జిల్లా అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులతో పాటు రాష్ట్ర కమిటీ, నంద్యాల జిల్లా కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. దేశ వ్యాప్తంగా ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు నాగేశ్వర రావు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పార్నపల్లిలో ఆలయ పాలకమండల్ల ప్రమాణం

**ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ గా ప్రతాప్ రెడ్డి**

**వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ గా వెంకటరమణ**



ప్రమాణం చేస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ పాలక మండలి



ప్రమాణ స్వీకారం చేస్తున్న వీరభద్ర స్వామి పాలక మండలి

**బండి ఆత్మకూరు, జులై 21, (రిపబ్లిక్ న్యూస్) :** బి బండి ఆత్మకూరు మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి, వీరభద్ర స్వామి ఆలయాలకు నూతన పాలకమండలి ఏర్పాటయింది. ఇందులో భాగంగా ఆలయ అధికారులు నూతన పాలకమండలి చేత సోమవారం ప్రమాణం చేయించారు. ముందుగా పాలక మండలి సభ్యుల చేత ఆలయాల ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ గా వై.ప్రతాప్ రెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ గా వీపనగండ్ల వెంకటరమణలను పాలకమండలి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో స్థానిక టిడిపి నాయకులు బుల్లెట్ రాఘవరెడ్డి,మురళీమోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఆలయాల పాలకమండలి సభ్యులను టిడిపి మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు జాకీర్ ఖాన్ ల తో పాటు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ చైర్మన్లు మాట్లాడుతూ ముందుగా శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలకమండలి సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పరమేశ్వర రెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, ఎన్ .రాఘవరెడ్డి, ఎం.రామేశ్వర రెడ్డి,అర్చకులు జనార్ధన స్వామి, గురు స్వామి, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతోషంగా ఉన్నారు

**: కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**



**కర్నూలు ప్రతినిధి జూలై 21 (రిపబ్లిక్ న్యూస్ )** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. సోమవారం నగర శివారులోని బి.తాండ్రపాడు గ్రామంలో సర్పంచ్ అకే పోగు జయన్న ఆధ్వర్యంలో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ప్రాధాన్యత ప్రకారం పరిష్కరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించి, ప్రజల్లో హర్షాతిరేకాలు నింపారు. ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు వందనం చేస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ... గత వైసీపీ పాలనలో రాష్ట్రం రావణకాష్టంగా మారిందన్నారు. ఆ ప్రభుత్వం కబ్జాలు, కుట్రలు, హత్యలు, లిక్కర్ స్కాంలతో ప్రజలను విసిగించిందని మండిపడ్డారు. అందుకే ప్రజలు చైతన్యంతో ఓటేస్తూ వైసీపీకి గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకెళు తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో బి.తాండ్రపాడు సర్పంచ్ ఆకేపోగు జయన్న, తెదేపా, జనసేన పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీవన ఎరువులతో పంటకు బలం

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** జీవన ఎరువులు వినియోగిస్తే 10 శాతం ఎరువులను ఆదా చేయొచ్చని. అదేవిధంగా పచ్చిరొట్ట పైర్ల ఎరువులను వాడటం ద్వారా 25 శాతం ఎరువులను ఆదా చేయొచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో కలెక్టర్ లక్ష్మీశ. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి పచ్చిరొట్ట పైర్లు, జీవన ఎరువుల ప్రయోజ నాలతో రూపొందించిన పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ పచ్చిరొట్ట పైర్లతో నేలసారం పెరుగుతుందని, నేలలో పోషకాల వృధా తగ్గుతుంద న్నారు. ఆరోగ్యకర నేల వల్ల ఆరోగ్యకర వ్యవసాయ ఉత్పత్తు లు లభిస్తాయన్నారు. అదేవిధం గా రైజోబియం, అజోటోబాక్టర్, అజోస్పైరిల్లం, బ్లూ గ్రీన్ ఆల్గే, అజోల్లా, మైకోరైజా వంటివి వాతావరణ నత్రజనిని మట్టిలో నిలిపి మొక్కకు ఉపయోగపడే లా చేస్తాయన్నారు. జీవన ఎరువులు వినియోగించేటప్పు డు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని పాటించాల న్నారు. ఈ జీవన ఎరువుల కాలపరిమితి 6-12 నెలలు ఉంటుందని, రసాయనిక ఎరువులు, కీటకనాశకాలతో కలిపి వేయకూడదని, నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వాడటం మంచిదని, ఈ అంశాల పై క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది అన్నదాతలకు అవగా హన కల్పించాలని, ఇందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాల ను వినియోగించుకోవాలన్నారు. పెట్టుబడుల ఖర్చును తగ్గించు కొని సాగును లాభసాటిగా మార్చుకోవడంలో రైతులను చేయిపట్టి నడిపించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ కి అర్జీ ఇచ్చిన మున్సిపల్ సిబ్బంది




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 21(రిపబ్లిక్ న్యూస్)** ఈ సందర్భంగా సి ఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలి. ఇంజనీరింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘం నాయకులను పిలిచి చర్చ జరిపి సమస్యలు పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజ నీరింగ్ విభాగ నాయకులు పరిమి రవి, తానూరి శ్రావణ్ కూమార్, దారెల్లి అశోక్ కుమార్, కండెల శ్రీను, మార్కపూడి దాసు, బ్రహ్మం, తమ్మవరపు బాల్, అనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాస సారే కార్యక్రమంలో తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మండలం అంబారు పేట గ్రామంలోని ప్రసిద్ధ సత్యమ్మ అమ్మవారి దేవస్థానం లో సోమవారం నాడు జరిగిన ఆషాడ మాస సారే కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యు రాలు తంగిరాల సౌమ్య పాల్గొని, భక్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, సత్యమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంతీయ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా విశేష గుర్తింపు పొందిందని, ఆషాడ మాస సారే కార్యక్రమం భక్తుల మధ్య ఐక్యతను ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తుందని అన్నారు. ఆమె దేవస్థాన అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు పలువురు ప్రముఖు లు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తి పూర్వక వాతావరణంలో జరిగి, పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారి దర్శనం చేసుకున్నారు.

# ద్వారావతి దాతృత్వం ఆదర్శనీయం

**- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** ఆకలి కడుపులను నింపి మానవ సేవయే మాధవ సేవగా తలచి దాతృత్వంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ద్వారావతి ఫౌండేషన్ అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నిత్యం ఎంతోమంది ఆకలిని తీర్చుతు న్న ద్వారావతి నిత్యాన్నప్రసాద సేవ ద్వారా గత నాలుగేళ్లుగా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాలను వచ్చే వారికి భోజనం అందిస్తున్నారు. సోమ వారం ఈ సేవా కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొని అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీలు సమర్పించేందుకు చాలా దూరప్రాంతాల నుంచి సైతం ప్రజలు వస్తుంటారని. అలాంటి వారు దాదాపు 200 మంది ఆకలిని తీర్చుతున్నద్వారావతి ఫౌండేషన్ సేవలు అభినందనీ యమని పేర్కొన్నారు. అన్నార్తు లకు చేయూతనివ్వడంతో పాటు వైద్య శిబిరాలు నిర్వహి స్తూ ఫౌండేషన్ వైద్య సేవలను కూడా అందిస్తోందన్నారు. ప్రతి ఆదివారం విజయవాడ, నూజివీ డులో ఉచిత ఆదివారం హాస్పి టల్స్ ద్వారా, ప్రతి నెలా మెగా క్యాంపులను నిర్వహిస్తూ పేదల కు ఉచిత వైద్య సేవలు అందిం చేందుకు ఫౌండేషన్ చేస్తున్న కృషి చాలా ఉన్నతమైనదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ జి.సంతోష్ కుమార్, వైస్ ఛైర్మన్ పి.సత్య, ట్రస్టీ బోర్డు సభ్యులు ఎస్.విజయ్, కుమార్, సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫొటోగ్రఫీ పోటీల ఎంట్రీలను ఈ నెల 31లోగా పంపండి

**- ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ఆగస్టు 19న పురస్కారాల ప్రదానం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేసేందుకు ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు ఈ నెల 31వ తేదీ లోపు ఎంట్రీలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఉత్తమ న్యూస్ ఫొటో విభాగాల్లో పోటీలు నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. మొదటి విభాగం కింద జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర / స్వచ్ఛ ఎన్టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధిం చి ఫొటో ఎంట్రీలు పంపొచ్చన్నా రు. రెండో విభాగంలో తల్లికి వందనం / విద్య, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం – 2 ఉన్నాయని, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగం లో ప్రథమ (రూ. 10 వేలు), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ. 4 వేలు) బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక సెక్షన్ నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు సెక్షన్ల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చని, 2024, జూన్ 12 నుంచి 2025, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలన్నారు. ఫొటో సైజు 12%శ%10 ఉండాలని, ఫొటోలు ఎన్టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలని సూచించారు. ఒరిజినల్ ఫొటోలతో ఎంట్రీలను విజయవాడ గోపాల్‌రెడ్డి రోడ్డు లోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహం ఆవరణంలో గల డీపీఆర్‌వో కార్యాలయంనందు అందజేయాలని, ఇతర వివరాలకు 9121215373 నంబర్లో సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# నందిగామ లో గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని రైతుపేట గీతమందిరం ఎదురు రోడ్లో ఓ అపార్ట్మెంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికుల వివరాల మేరకు అపార్ట్మెంట్లోని రెండో అంతస్తు లో పిండి వంటలు చేస్తుండగా గ్యాస్ లీకై మంటలు వ్యాపించా యి. ఈ ప్రమాదంలో సుమారు రూ.4లక్షల ఖరీదైన గృహోపకర ణాలు అగ్నికి ఆహుతయ్యా యనీ వంట చేస్తున్న మహిళకు స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. అగ్నిమాపక శాఖ అధికారులు మంటలు అదుపు చేశారు.

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సొంత నిధులతో

# కాలువ పూడిక తీత పనులు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం అనాసాగరం గ్రామంలో రైతులు తమ పంట పొలాలకు సాగునీరు అందించా లని చేసిన విజ్ఞప్తిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వెంటనే స్పందించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు తన సొంత నిధులతో అనాసాగరం – శనగపాడు సప్లై ఛానల్‌లో పూడిక తీత పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తంగిరాల సౌమ్య స్వయంగా హాజరై, కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. అనాసాగరం గ్రామ రైతులు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి సమస్యను గుర్తించిన తంగిరాల సౌమ్య, సాగునీరు సకాలంలో పొలాలకు అందేలా చేయడానికి ఈ చొరవ తీసుకున్నారు. కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా నీటి ప్రవాహం సాఫీగా సాగి, రైతుల పంటలకు అవసరమైన నీరు అందనుంది. ఈ పనులు పూర్తయితే గ్రామంలోని వందలాది ఎకరాల పంట పొలాలు సాగునీటి సౌకర్యాన్ని పొందనున్నాయి. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "రైతులు అన్నదాతలు. వారి సమస్యల ను వెంటనే పరిష్కరించడం మా ప్రభుత్వ బాధ్యత. అనాసాగరం రైతుల సమస్యను సొంత సమస్యగా భావించి, తక్షణ చర్యలు చేపట్టాము. ఈ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రతి రైతు పొలానికి నీరు అందేలా చేస్తాము," అని హామీ ఇచ్చారు. గ్రామ రైతులు ఈ చొరవను స్వాగతిస్తూ, సౌమ్యకు సత్వర స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. "మా సమస్యను వెంటనే పరిగణనలోకి తీసుకుని, సొంత నిధులతో పనులు ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కి మా ధన్యవాదాలు. ఇది మాకు ఎంతో ఊరటనిచ్చింది," అని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతు సంఘం నాయకులు, కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు. ఈ పనులు త్వరలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తంగిరాల సౌమ్య ఈ చొరవ గ్రామ రైతులకు కొత్త ఆశలను రేకెత్తించింది.

# బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కంచికచర్ల మండల విస్తృతస్థాయి సమావేశం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** కంచికచర్ల పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైనా నందిగామ మాజీశాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అధికారంలోకి వచ్చేందు కు అమలు సాధ్యంకానీ హామీ లివటం అధికారం లోకి వచ్చిన తరువాత విస్మరించటం ముఖ్యమంత్రి చంద్రబాబు కు వెన్నెతో పెట్టిన విద్యని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరిం చాలన్నారు. ముఖ్యంగా మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం మోసాలను అర్థమ య్యేలా వివరించాలని తెలిపారు. కూటమిని నమ్మి మోసపోయిన ప్రజలు:ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు పూర్తిగా మోసపోయారని జగన్మోహన్ రావు తెలిపారు ఏడాది కాలంగా ప్రజలకు చేసిందేమీ లేకపోయినా సుపరిపాలన – తొలి అడుగు అంటూ ప్రజలను మరోసారి ఏ మార్చే యత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకా లను అదిగో చేస్తున్న ఇదిగో ఇస్తున్నామంటూ అసత్య ప్రచారాలు చేయటం తప్ప ఒక పథకాన్ని కూడా సమర్థవంతం గా అందించిన దాఖలాలు లేవని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తే కూటమి ప్రభుత్వ%శీ% మాత్రం ఇచ్చే అరకొర పథకాలను షారుతులు విధించి అనర్హు లంటూ లబ్దిదారులను కుదిస్తుందని తెలిపారు. వారి మోసాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న కాలంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమం లో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా అర్జీలను పరిష్కరించండి

**నిర్ధేశించిన సమయంలో అర్జీలను పరిష్కరించాల్సిందే.. -జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** ఆర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా అర్జీలకు పరిష్కరించుపాలని, నిర్ధేశించిన సమయంలో అర్జీలను పరిష్కరించాల్సిందే నని ఈ విషయంలో ఎటువంటి అలసత్వాన్ని ఉపేక్షించబోనని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్జీదారుల నుండి స్వీకరించిన సమస్యలకు సంబంధించి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. ఆర్జీదారుల సంతృ ప్తి చేందాలనే లక్ష్యంతో అధికా రులు సమస్యలను నిర్ధేశించిన సమయంలో పరిష్కరించాలని ఈ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన ఉపేక్షించే ప్రశక్తే లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారమవుతుందనే ఆశతో గ్రీవెన్సెల్‌ను ఆశ్రయిస్తా రన్నారు. వారి నమ్మకానికి బలం చేకూర్చే విధంగా నాణ్యతా ప్రమాణాలతో ఆర్జీలను పున రావృతం కాకుండా పరిష్కరిం చాలన్నారు. అర్జీలు ఎట్టిపరిస్థి తులతో పెండిరగ్ ఉండరాద న్నారు. వ్యక్తిగత సమస్యలు ఎదురైనప్పుడు పడే ఇబ్బందు లు పరిష్కరించుకోవాలనే తపన అధికారులకు ఎలా ఉంటుందో ప్రజలకు కూడా ఆదే విధమైన భావన ఉంటుందనే విషయాన్ని అధికారులు గుర్తుపెట్టుకుని సేవ చేస్తున్నాననే మానవతాదృ కృథంతో సమస్యల పరిష్కారం పై దృష్టిపెట్టాలన్నారు. నమోద్కెన ఆర్జీలకు సంబంధించి కిందిస్థాయి అధికారుల నుండి తగిన సమాచారాన్ని సేకరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే ధ్యేయంగా ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చాలన్నారు. ఆర్జీల పరిష్కారంపై తాను ప్రతి రోజు సమీక్షాన్నానని ఆర్జీల పరిష్కారంలో సరైన కారణం లేకుండా జాప్యం జరిగినా, నాణ్యత లేకున్నా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**169 అర్జీల స్వీకరణ:**

రెవెన్యూ శాఖకు సంబంధించి 46, పోలీస్ శాఖకు 26, విద్య 23, ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్ 12, పంచాయతీరాజ్ 9, ఏపిసిపిడిసిఎల్ 8, పౌరసరఫరాలు 5, విభిన్న ప్రతిభావంతులు 5, డిఆర్‌డిఏ 5, ఎండోమెంట్స్ 5, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 3, ఆర్ఐవో 3, ఆర్‌డబ్ల్యుఎస్ 3, హెల్త్ 2, సోషల్ వెల్ఫేర్ 2, సర్వే 2, వ్యవసాయం, పశు సంవర్ధక, కో – ఆపరేటివ్, అటవీ, జిఎస్‌డబ్ల్యు ఎస్, హౌసింగ్, ఐసిడిఎస్, లీడ్ బ్యాంకు మేనేజర్, నైపుణ్యాభి వృద్ధి, నీటివనరులకు సంబంధించిన ఒక్కో అర్జీతో కలిపి మొత్తం 169 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డిఆర్‌వో ఎం లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వి నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణపై దృష్టిపెట్టండి

**- మురుగునీరు సక్రమ పారుదలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి**

**- రోడ్లపై వర్షపు నీరు నిలిచే పరిస్థితి ఎక్కడా ఉండకూడదు**

**- ఇంజనీరింగ్ లోపాలు లేకుండా చూడాలి**

**- స్వచ్ఛత, సీజనల్ వ్యాధులపై ప్రజలకూ అవగాహన కల్పించాలి**

**- వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ నగర పరిధిలో డ్రైనేజీ వ్యవస్థపై దృష్టిపెట్టాలని, నిర్వహణ పరంగా ఎక్కడా లోపాలు ఉండటానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు స్పష్టం చేశారు.

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలో క్షేత్రస్థాయి పరిస్థితుల ను పరిశీలించేందుకు కలెక్టర్ లక్ష్మీశ సోమవారం వివిధ ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ముందు పిన్నమ నేని పాలీక్లినిక్ రోడ్డు, నిర్మల్ కాన్వెంట్ రోడ్డు, వన్‌టౌన్ లో బ్రిడ్జ్ ప్రాంతాలను పరిశీలించగా. పీజీఆర్ఎస్ కార్యక్రమం ముగిసి న అనంతరం దేవీనగర్, న్యూ రాజరాజేశ్వరిపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, సక్రమ మురుగునీటి పారుదల, రక్షిత తాగునీరు అనేవి ప్రజల ఆరోగ్య భద్రతకు చాలా కీలకమ ని డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకుంటే మురుగునీరు రోడ్లపైకి చేరడంతో దుర్వాసనతో పాటు దోమలు పెరిగి ప్రజలు డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి విష జ్వరాల బారినపడే ప్రమాద ముందన్నారు. వరద, మురుగు నీటి కాల్వల్లో ఎక్కడా అడ్డంకు లు ఉండటానికి వీల్లేదని, ఒకవేళ ఏదైనా సమస్య ఏర్పడితే యుద్ధప్రాతిపదికన సమస్యను సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలువ ప్రారంభం నుంచి చివరి వరకు పూడికలు అనేవి లేకుండా చూడాలన్నారు. అదే విధంగా వర్షపు నీరు కూడా ఎక్కడా రోడ్లపై నిలిచిపోకుండా చూడాలని, వాహనదారులకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నగర రహదారుల్లో ఇంజనీ రింగ్ లోపాలు లేకుండా చూడా లన్నారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా నీళ్లు నిలిచినా, డ్రైనేజీ సమస్య ఉన్నా 91549 70454 నంబరుకు ఫోన్‌చేసి సమాచారమివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**సామాజిక స్పృహే మనకు, మన కుటుంబానికి రక్ష:**

చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వస్తువు లు వంటి వాటిని కాలువల్లోకి నెడితే తిరిగి ఆ చెత్తే అంతులోని అనారోగ్యాల రూపంలో మన నెత్తినపడుతుందని. వ్యర్థాలను సరైన విధంగా వేరుచేసి, పారిశు ద్ధ్య సిబ్బందికి ఇవ్వడం, పాలిథీన్ కవర్లు వంటివాటిని వాడకుం డా, ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యా మ్నాయ వస్తువులను ఉపయో గించేలా అవగాహన కల్పించాల ని, సామాజిక స్పృహ, క్రమశిక్షణ మనల్ని, మన కుటుంబాలను, సమాజానికి రక్ష అనే విషయా న్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి జరుగుతున్న మహా యజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగం కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపు నిచ్చారు. ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా చూడాలని. యజ మానులకు నోటీసులు పంపి, మొక్కలు నాటేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. అన్నపూర్ణ తదితరులుఉన్నారు.

# రామకుప్పండా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల లో

# శుభ్రత లోపం పై ఎం ఆర్ పి ఎస్ ప్రతినిధుల అభ్యంతరం

రామగుప్పం (రిపబ్లిక్ న్యూస్ )జూలై 21

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎస్సీ ఎస్టీమరియు ఓబీసీ వర్గాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, నివాస సదుపాయాలు, మరియు అన్ని విధాలైన మద్దతుతో విద్యను అందించేందుకు ఏర్పాటయ్యాయి.

అయితే, ఇటీవలి రోజులుగా రామకుప్పంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుభ్రత అభావం స్పష్టంగా కనిపిస్తోంది. సిబ్బంది కొరత కారణంగా వసతి గృహాలు, స్నానాల గదులు పూర్తిగా అస్తవ్యస్థంగా మారి, దుర్వాసన వ్యాపించి, విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పుగా మారాయి. గత వారం రోజులుగా ఈ సమస్య కొనసాగుతున్నా, సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఈ విషయమై సమాచారం సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి రావడంతో ఎం ఆర్ పి ఎస్లిచిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంపి.ప్రకాష్ మాదిగలి మరియు రామకుప్పం ఎం ఎస్ పిజిల్లా నాయకులు వెంకటేష్,మాజీ నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జ్ రాఘవేంద్ర ఎం ఎస్ పిమండల అధ్యక్షులు



గోవిందప్ప,మండల కో ఇంచార్జ్ జయప్ప,కుప్పం మండల ఎమ్మార్పీ పి ఎస్ కో ఇంచార్జ్ రాజేష్,వెంకటేష్,బాబు, కార్యకర్తలు గురుకుల పాఠశాలను సందర్శించారు. వారు అక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించి, పాఠశాల ప్రిన్సిపల్ను కలసి విద్యార్థుల ఆరోగ్య భద్రత విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.

**వారు అధికారులను కోరిన ముఖ్య అంశాలు:**

శుభ్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలి.

అవసరమైన సిబ్బందిని నియమించి, శుభ్రతను ప్రతి



రోజూ నిర్వహించాలి.

విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలి.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి.

"నేటి బాలలే రేపటి పౌరులు" అన్న దృష్టితో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో రాజీ పడకూడదని ఎం ఆర్ పి ఎస్ మరియు ఎన్డీఏ నాయకులు అధికారులకు స్పష్టం చేశారు. పాఠశాల నిర్వహణలో ఉన్నత ప్రమాణాలు పాటించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**కె.జి నుండి పి.జి.వరకు విద్యారంగ సమస్యలను పరిష్కారం -పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ.**

కర్నూలు ప్రతినిధి జూలై 21 (రిపబ్లిక్ న్యూస్)

రాష్ట్రంలో విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ అన్నారు.సోమవారం నాడు కర్నూలు కలెక్టరేట్ ఎదుట కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ పి.డి ఎస్.యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్స్ స్కాలర్షిప్స్ నేటి వరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. పుస్తకాల పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్న వారిపై నేటి వరకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అర్ధాకలితో ఆకలి కేకలతో అలమటిస్తున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మెటిక్, మెస్ చార్జీలు పెంచాలని హాస్టల్ విద్యార్థులకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాడు యువగళం పాదయాత్రలో



ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 50 వేల అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ప్రధానంగా జిల్లాలో ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతనంగా శాశ్వత భవన నిర్మించాలని, ఎమ్మిగనూరు ఆదోని మధ్యన ఉన్న మెడికల్ కళాశాల పాలన పున ప్రారంభించి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు విదేశీ పర్యటనలు చేయడం దారుణమని అన్నారు. ఈనెల 25వ తారీఖున విజయవాడ నగరంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షాహిద్, జిల్లా సహాయ కార్యదర్శి కె. సోమశేఖర్ మద్రిస్వామి, అఖిల్,పి.వై.ఎల్ జిల్లా నాయకులు నవీన్,సురేంద్ర,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వినోద్,కిరణ్,వంశీ,హరి,వినయ్,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి అడ్లూరి, కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూలై 21( రిపబ్లిక్ న్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్, మంత్రులతో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా చేపట్టబోయే సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈనెల 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులు గా వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో హైడ్రా ఆధ్వర్యంలో 150 బృందాలను సిద్ధం చేశామని అన్నారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్థంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు.వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా



ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహించాలని, ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పర్యవేక్షించాలని అన్నారు. అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మన ప్రాజెక్టులలో నీరు నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేశామని అన్నారు. గోదావరి బేసిన్ లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని, ఇక్కడ నీరు వృధాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువుల అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాల అమ్మే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని, పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారు. ఎరువుల లభ్యతపై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులు ముందస్తుగా ఎరువుల స్టాక్ పెట్టుకోకుండా అవగాహన కలిగించాలని అన్నారు. 20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల



కోసం కాకుండా ఇతర అంశాలకు, డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియోగిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని అన్నారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7 లక్షల రేషన్ కార్డులను 31 లక్షల లబ్ధిదారులతో మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని, ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని, ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒక చోట పాల్గొనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డిఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కిందిస్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీవో మధు సుధన్, జిల్లా లోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం

**ముఖ్య అతిథులు సమాచార హక్కు చట్టం సంస్థ**

**మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు కే జలపతి**

కుప్పం (రిపబ్లిక్ న్యూస్ )జూలై 21



కుప్పం ఎంపీడీవో కార్యాలయం తమ చాంబర్లో ఎంపీడీవో ఇంచార్జ్ విజయ్ దత్ వారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాచార హక్కు చట్టం సంస్థ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు కే జలపతి హాజరు సమాచార హక్కు చట్టం అనేది ఎంతో పారదర్శకతకు,జవాబుదారీతనానికి నిదర్శనం సమాచారం కోరిన అర్జీదారులకు సకాలంలో సమాచారం అంది ఇవ్వాలని ఇన్చార్జ్ ఎంపీడీవో అధికారులకు పలు సూచనలు జాతీయ ఉపాధ్యక్షులు సమావేశంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సలహాలు వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు నెలల చిన్నారి పసికందు కు

# కాలు ఫ్రాక్చర్ కు కారణాలేంటి.?

**ఐసీడీఎస్ పర్యవేక్షణ లోపంతోనే ఇటువంటి సంఘటనలు పునరావృతం.!**

**జిల్లా కలెక్టర్ స్పందించి ఐసీడీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.!**

నంద్యాల జూలై 22 (రిపబ్లిక్ న్యూస్) :



నంద్యాల జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ సంరక్షణ కేంద్రంలో గత ఆరు నెలలుగా ఉంటున్నటువంటి చిన్నారి పసికందు శ్లోక కు కాలు ఫ్రాక్చర్ కావడం ఏంటనీ , దీనిపై విచారణ జరిపి వివరణ ఇవ్వాలని , ఆరు నెల పసికందు చేతులు %c% కాళ్లు ఊపుతూ ఆడుకోవడం – నిద్రపోవడం – కళ్లు తెరచి చూస్తూ నవ్వడం తెలుసుకొని చిన్నారి శ్లోక కు తీవ్ర స్థాయిలో కాలుకు ఫ్రాక్చర్ ఎలా జరిగిందో తెలపాలని ఆలిండి ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ (ఏ.ఐ.ఎఫ్.బి) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు , బీసీ–ఎస్సీ–ఎస్టీ–మైనారిటీ విద్యార్థి , యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు , బహుజన ప్రజాసంఘాల సీనియర్ నేత డాక్టర్.! జి.బాలస్వామి డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి పసికందు శ్లోక ను చూడటం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూఆరు నెలల పాప చూడడము చేతులు , కాళ్లు ఆడించడం మాత్రమే తెలిసిన పాపకు ఏ విధంగా ఫ్రాక్చర్ అయ్యిందో విచారణ జరిపించాలని , ఐసీడీఎస్ హోమ్ లో ఉంటున్న ఐదు మంది పిల్లల పర్యవేక్షణలో ఇంత లోపం జరుగుతుందంటే అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడమేనని , ఐదు రోజుల నుంచి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శ్లోకను నేటి వరకు కూడా ఐసీడీఎస్ పిడి పర్యవేక్షణ చేయకపోవడం చాలా నిర్లక్ష్యమని చిన్న పిల్లల పట్ల ఏ విధమైన శ్రద్ధ ఉందో ఆలోచన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గారు ఈ ఘటన పైన విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అనాధలైన పిల్లలను ప్రభుత్వము అక్కున చేర్చుకుని వారిని కాపాడే బాధ్యత ఐసీడీఎస్ కు అప్పగిస్తే అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వలన చిన్న పిల్లలకు ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయంటే చిన్నపిల్లల పట్ల ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని వారు కోరారు.

# నకిలీ పట్టాదారు పాసుబుక్కుల

# తయారీ ముఠాను అరెస్టు

నంద్యాల క్రైం, జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):



సంజామల మండలంలో నకిలీ పాసుబుక్కులు తయారు చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను కోవెలకుంట్ల పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి 12 నకిలీ పాసుపుస్తకాలు, 5 టైటిల్ డీడ్ బుక్కులు స్వాధీనం చేసుకున్నాము. 2023వ సంవత్సరంలో సంజామల మండల తహశీల్దారు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంజామల పోలీస్ స్టేషనులో 2023వ సంవత్సరంలో కేసు నమోదు చేయడం జరిగింది. సంజామల మండల తహశీల్దార్ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న బషీర్ అహ్మద్,సంజామల గ్రామానికి చెందిన ఉపేంద్ర లు నకిలీ పాసు పుస్తకాలు తయారు చేసి, లేని భూమిని ఉన్నట్లుగా పేరుసోముల, గిద్దలూరు, ఆర్.లింగందిన్నె, ముదిగేడు ప్రాంతాల్లో కొత్త సర్వే నంబర్లు సృష్టించి 55 మందికి నకిలీ పాసుబుక్కులు ఇచ్చి ఆన్లైన్ ఎక్కించారు. ఒక్కొక్కరికి 5 ఎకరాలు చొప్పున గ్రామ ప్రజల వద్ద నుండి ఒక్క పాసుబుక్కుకు 30,000/- రూ,, డబ్బులు తీసుకుని ఇచ్చారు. వీరిలో సుమారు 49 మంది పేర్ల మీద బ్యాంకులలో లోను కూడా సుమారు 80 లక్షలు తీసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తులో భాగంగా ఇంకా కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉపేంద్రకు, బషీర్ అహ్మదుకు తెలిసిన సంజామల గ్రామానికి చెందిన ఈపూరి వరప్రసాద్, గడివేములకు చెందిన దూదేకుల మహమ్మద్ రఫీ, దూదేకుల పెద్ద జమాల్ బాషా,కర్నూలు టౌన్ కు చెందిన అబ్దుల్ సత్తార్, కంపమల్లకు చెందిన వరప్రసాద్ లు అమాయకులను ఎన్నుకొని వారికి నిజం చెప్పకుండా లేని భూమిని ఉన్నదిగా చెప్పి ఈ నకిలీ పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. 2018లో అప్పటి ఎం.ఆర్.ఓ ఎద్దుల ఎలిజబెత్ ఆన్లైన్లు అప్రూవల్ చేసింది అని తెలిసింది. 06 సర్వే నంబర్లు సృష్టించి 321.83 ఎకరాలు లేని భూమిని ఉన్నదిగా చూపించి 67 మందికి ఆన్లైన్ ఎక్కించారు. 55 మందికి పాస్ బుక్ లు ఇచ్చారు. వీరి వద్దనుండి మొత్తం 12 పాసుబుక్కులు అందులో 5 టైటిల్ డీడ్ బుక్కులు స్వాధీనం చేసుకోవడమైనది ఈ పాసుబుక్కులు తీసుకున్న వారందరూ సంజామల, కోవెలకుంట్ల, గడివేముల, నందికొట్కూరు, కర్నూలు జిల్లాకు చెందిన వారుగా తేలింది. ప్రభుత్వ సొమ్ము లోన్ క్రింద తీసుకున్న వారందరూ లోన్లు తిరిగి కట్టాలి లేకపోతే వారు కూడా ఈ కేసులో ముద్దాయిలవుతారు.

# పశువైద్య కళాశాలలో ఉపాధి అవగాహన సదస్సు

జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూలై 21( రిపబ్లిక్ న్యూస్)



జగిత్యాల జిల్లా కోరుట్ల పశువైద్య కళాశాలలో సోమవారం కళాశాల అసోసియేట్ డీన్ ప్రొ. డా.దాసరి శ్రీనివాస్ పర్యవేక్షణలో, ప్లేస్మెంట్ సెల్ అధికారి డా.రాధాకృష్ణ సమన్వయంతో ఉపాధి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రముఖ అంతర్జాతీయ పశు సంబంధిత ఆహార తయారీ సంస్థ బెంగళూరు భారత విభాగానికి చెందిన జాతీయ మేనేజర్ సంజీవ్ భరద్వాజ్, తెలుగు రాష్ట్రాల మేనేజర్ లక్ష్మణ్ లు ముఖ్య అతిథులుగా హాజరై, కళాశాల విద్యార్థులకు ప్రైవేటు రంగంలో వెటర్నరీ పట్టభద్రుల కోసం ఉన్న వివిధ ఉద్యోగ, వ్యాపార, ఆవిష్కరణల అవకాశాల గురించి విశ్లేషణాత్మకంగా వివరించారు. అంతర్జాతీయ అవకాశాలపై కూడా విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.పల్లవి, డా.మోహిత, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జవాన్ మృతి తో కన్నీటి పర్వం





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో**
**( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం వర్తమన్నూర్ గ్రామానికి చెందిన నలువల ఆకాష్ అనే యువకుడు గత ఆరు నెలల క్రితం అస్సాం రైఫిల్స్ లో జవాన్ గా ఉద్యోగనికి ఎంపికయ్యాడు. వారికీ శిక్షణ తీసుకుంటున్న క్రమంలో 20 కిలోమీటర్ల రన్నింగ్ చేస్తుండగా ఒక్కసారిగా అక్కడికాక్కడే కుప్ప కూలిపోయాడు. అది గమనించిన సైనిక అధికారులు ఆ యువకుడిని హుటాహుటిగా వెంటనే హాస్పిటల్ కి తరలించారు. రన్నింగ్ చేస్తున్న క్రమంలో ఆకాష్ డిహైడ్రేషన్,తో మృతి చెందినట్లు అధికారులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆ కుటుంబానికి తమ కుమారుడు అండగా నిలుచనే సమయంలోనే ఆ యువకుని మృతితో కుటుంబం శోకసముద్రంలో మునిగింది. మృతి చెందిన యువకుని మృతదేహం అయన స్వంత స్వగ్రామమైన వర్తమన్నూర్ కి తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామంలో ప్రతి ఒక్కరితో సన్నిహితంగా కలిసి మెలిసి ఉండే ఆకాష్ మృతితో తన మిత్రులు కుటుంబ సభ్యులు లుదిగ్ర్భాంతికి లోనవుతున్నారు. ఆకాష్ మృతి తో విషాదఛాయలు కమ్ముకున్నాయి శోకసముద్రం లోకి గ్రాస్తులు.

## ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను పరామర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద మండల పరిధిలోని మొర్గి గ్రామంలోని మాడల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఇట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు హుటాహుటిన ఆసుపత్రికి బయలుదేరి విద్యార్థులను పరామర్శించి ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .అనంతరం ఎమ్మెల్యే గారు విద్యార్థులతో మరియు పాఠశాల యొక్క ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ కు గల కారణాలు ఏంటని వారిని అడిగి తెలుసుకున్నారు అలాగే ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న విద్యార్థులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యొక్క వైద్యులకు ఎమ్మెల్యే గారు సూచించారు .ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆసుపత్రి సూపర్ రిండెంట్, నాగలిగిద్ద మండల ఎంఈఓ మన్మధ కిషోర్,పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు, గుండె రావు పాటిల్,శంకర్ ముదిరాజ్, ఆసుపత్రి వైద్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయ ఉన్నారు.

## కష్టపడే ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది :ఆడే.గజేందర్



**ఆదిలాబాద్ 21 జూలై (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మల్లెపూల. నర్సయ్య గారికి శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే.గజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీగా నిబద్ధతతో కష్టపడిన నాయకునికి దక్కిన గౌరవం అని మల్లెపూల. నర్సయ్య ను గ్రంథాలయ చైర్మన్ గా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కచ్చితంగా పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు. నేను కూడా గ్రంథాలయాల్లో చదువుకొని సివిల్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించానని ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచన తో రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు.ప్రతీ ఏటా గ్రంథాలయల అభివృద్ధి కోసం 50 లక్షల రూపాయలు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఏఎంసి చైర్మన్ కొమరం.సత్యవతి కోటేశ్వర్, ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం. నారాయణ రెడ్డి, బోథ్ ఏఎంసి చైర్మన్ బొడ్డు. రంగారెడ్డి అధికార ప్రతినిధి పసుల. చంటి, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బగునురే. మాధవ్ పటేల్, ప్రవీణ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### జిల్లా ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యావాదాలు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి




**ఆదిలాబాద్ జిల్లా జూలై 21 రిపబ్లిక్ న్యూస్:-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ జంతువు పులిని కాపాడడానికి మహారాష్ట్రలోని తడోబా-అందారి, తెలంగాణలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ తో పాటు కొమరం భీమ్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ పేరిట పులుల అభయారణ్యం జీవో నెంబర్ 49ని తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు నిలిపివేయాలని మద్యంతర జీవో జారీ చేసింది.అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రతినిధుల బృందం రాష్ట్ర అటవీ పర్యావరణ మంత్రివర్యులు, మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి తదితరులతో మాట్లాడి జీవో నిలుపుదల చేసినందుకు ఆ ప్రాంత ప్రజలు, ఆదివాసీల తరఫున, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదములు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు.ఆదివాసీ సంక్షేమానికి, అస్తిత్వాన్ని కాపాడటానికి ఈ నిర్ణయమే తార్కానమని, త్వరలోనే పోడు భూములకు కూడా శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉన్నట్టు ఆయన తెలిపారు ఉమ్మడి ఆస్తుల పేరిట కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలకు మద్దతు ఇవ్వకుండా, అనుమతులు ఇవ్వకుండా అభ్యంతరాలు తెలపడం వెనకబడిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిని ఆపడమే అవుతుందని దీనిని బిజెపి నాయకులు వారి నాయకత్వానికి ఈ ప్రాంత అవసరాలను తీర్చే విధంగావిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు

# జీఓ 49 నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ

## కీలక పాత్ర పోషించిన రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం.బాపూరావు



**ఆదిలాబాద్ 21 జూలై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
జీఓ 49ను నిలిపివేస్తూ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ గజిట్ విడుదల చేసింది. గత కొన్ని రోజుల నుంచి జీవో 49ను నిలిపియాలని చెయ్యాలని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికి, మంత్రులు సీతక్క ఆదిలాబాద్ ఇంచార్జి మంత్రి జూపెల్లి కృష్ణ రావు, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సెకరిటీయేట్ లో రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు గారు మాట్లాడుతూ ప్రజల్లో పెద్ద ఎత్తున ఆందోళన కలిగిస్తున్న జీవో 49ను ప్రభుత్వం నిలిపివేసిందని చేసిందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత నెల ఉట్నూర్ లో ఆదివాసులతో సమావేశామైన జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారు ఆదివాసుల మనోగతం, %+ూ% వచ్చిన తర్వాత ఆదివాసుల ఆవేదన, ఆందోళన గురించి ముఖ్యమంత్రి గారితో వివరిస్తూ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, పంచాయతీ రాజ్ మంత్రి శ్రీమతి దనసరి సీతక్క గార్లతో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసి %+ూ% గురించి వివరాలు తెలుసుకొని ఆదివాసులకు అన్యాయం చేసే %+ూ% ని నిలిపి వేసిందన్నారు. టైగర్ కన్జర్వేషన్ కారిడార్ పేరిట ఆదివాసుల హక్కులకు తీవ్ర విగాతం కలిగించే జీవో 49 ఆపివేయాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఆదివాసులు అందరు హర్షం వెక్తం చేస్తున్నారని, ఆసిఫాబాద్ జిల్లాలోని 339 గ్రామాలకు ఈ జీవో అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని, దీన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించడం జరిగిందని, ఇటీవలనే ఢిల్లీకి వెళ్లి కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఓరం, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను, గిరిజన శాఖ మంత్రి లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని, మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖలను కలిసి వినతి పత్రాలు కూడా సమర్పించడం జరిగిందన్నారు. ఈ జీవో అమలు అయితే గిరిజనుల అస్తిత్వం కోల్పోతారని, అటవీ అధికారుల పెత్తనం పెరుగుతుందని వివరించడం జరిగింది. గిరిజనులు గిరిజనేతరులు ఆందోళనను గుర్తించిన ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు జీవో ఆపివేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# “చలో ఢిల్లీ” వాల్?పోస్టర్ ను ఆవిష్కరణ

## - ఆవిష్కరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూలై 21 ( రిపబ్లిక్ న్యూస్ )**
భారతదేశ జనాభాలో 72% పైగా ఉన్న బీసీలకు పార్లమెంట్ ,అసెంబ్లీ ఎన్నికల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23, 24 తేదీలలో “చలో ఢిల్లీ” పేరిట ఓబీసీ జాతీయస్థాయి సదస్సు వాల్ పోస్టర్ ను సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల నుంచి బీసీలు పాల్గొంటారని చెప్పారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పరచాలని, రెండు లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పథకం చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రత్యేక జీవో విడుదల చేసే విషయమై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కామారెడ్డి డిక్లరేషన్ లో స్వయానా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని పాటించకపోవడం, భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 243 డి, టీ లలో ఉన్న సవరణ రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వేషన్ అమలు చేసేటటువంటి హక్కు ఉన్నది. ఈ విషయమై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నిండు నూరేళ్ళు సుఖ, సంతోషాలతో వర్ధిలాలి

**ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే గారి 83వ జన్మదినోత్సవం సందర్భముగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రంలో కీర్తిశేషులు స్వర్గీయ పట్లోల కిష్టారెడ్డి మాజీ శాసన సభ్యులు గారి స్వగృహం లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే గారి జన్మదినోత్సవం సందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు విచ్చేసి కేకును కట్ చేసి మల్లికార్జున్ ఖర్గే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల కొరకు ఉద్యోగ మేళా కరపత్రాల విడుదల : షేక్. ఇమామ్



**సిరికొండ 21 జూలై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం. సుగుణక్క గారి సహకారంతో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశం తో మెగా జాబ్ మేళాని ఈ నెల 25 తేది న %జీజచీ% ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటల కి ప్రారంభం అవుతుంది అని ఉద్యోగ మేళా కరపత్రాలు విడుదల చేసారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్. ఇమామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం పేరు చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 50 వేల పై చిలుకు ఉద్యోగాలను కల్పించిందని తెలియచేసారు. తెలంగాణ లో నిరుద్యోగులు ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి గారు లక్ష్యం గా పెట్టుకున్నారని పేర్కొన్నారు. తాజాగా ఆత్రం సుగుణక్క గారు నిర్వహించే జాబ్ మేళా లో అంతర్జాతీయ సంస్థలు కూడా పాల్గొనడం తొలిసారని కావున మన బోథ్ నియోజకవర్గం సిరికొండ మండలంలోని యువతి, యువకులు, నిరుద్యోగులు భారీగా తరలి వచ్చి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారికి ఉచిత భోజన సదుపాయం కలదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన మైనార్టీ చైర్మన్ ఎండి. రంజాన్,సీనియర్ నాయకులు షేక్. ఇమామ్, ఎండి.రషీద్, బొడ్డు.దత్తు,రాథోడ్.అవినాష్,రాజన్న,కాత్తెల్లే.బుచ్చన్న, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి మేధ విద్యాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

## ఆకట్టుకున్న విద్యార్థుల పోతురాజు విన్యాసాలు









**తాండూరు జూలై 21 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు పట్టణంలోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో సోమవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అలాగే పాఠశాల ముందున్న పోరమ్మ మాతాకు విద్యార్థులు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ బోనాలు తయారు చేసిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు.. ప్రజలంతా చల్లగా జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మంజుల రెడ్డి, కల్పన, ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 103 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**




**నంద్యాల క్రైం, జులై 21, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 103 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని....**మూడు నెలల క్రితం కొండమాయపల్లె గ్రామా ప్రెసిడెంట్, బొజ్జయ్య అనే వ్యక్తులకు సుమారు 1,36,000/-రూపాయల విలువగల 96 బస్తాల వరి ధాన్యాన్ని కొని నాకు మూడు రోజులలో డబ్బులు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వడం లేదని నాకు న్యాయం చేయండని గోస్పాడు మండలం జూలపల్లి గ్రామానికి చెందిన జబ్బార్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2).నేను శిరివెళ్ల నందు ఒక ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తున్నాను నాకు పొదుపు లక్ష్మి సంఘంలో పనిచేస్తున్న షేక్. వహిదా అను వ్యక్తి నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి సుమారు 08 లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి చెల్లించకుండా ఇబ్బంది పెడుతుందని నాకు న్యాయం చేయండి అని పటాన్. షరీఫ్ ఖాన్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డి



**నంద్యాల క్రైం, జులై 21, (రిపబ్లిక్ న్యూస్):** డిజిపి హెడ్ క్వార్టర్ నుండి సాధారణ బదిలీలలో భాగంగా నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా బదిలీ అయ్యారు. శ్రీనివాసరెడ్డి సోమవారం నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్ నందు గల స్పెషల్ బ్రాంచ్ నందు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన పాప మృతి

**వైద్యుల పర్యవేక్షణ లేక పుట్టిన బిడ్డ మృతి చెందినట్లు ఆరోపణలు**

**కాన్పుల వార్డులో మంచాలు లేక గర్భిణీల నరకయాతన**





**నంద్యాల జూలై 22 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో నంద్యాల మండలం కానాలకు చెందిన ఆసియా అనే గర్భిణీకి సిజరిన్ చేయాలని చెప్పి సమయానికి వైద్యురాలు అందుబాటులో లేకపోవడంతో సోమవారం నర్సుల ఆధ్వర్యంలో ప్రసవం కావడంతో పుట్టిన వెంటనే పాప చనిపోయినట్లు సమాచారం. కాన్పు అయిన ఆసియా కూడా రక్తం ఎక్కువ పోవడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు. కాన్పుల వార్డులో మంచాలు లేకపోవడంతో జిల్లా ఆస్పత్రి కావడంతో గర్భిణులు వచ్చి నానా అగచాట్లు పడుతున్నట్లు హాస్పిటల్ కి వచ్చినవారు వాపోతున్నారు. రెండు

రో జు లు ం గా

ప్రభుత్వ ఆసుపత్రికి కాన్పు కోసం వచ్చి పోతున్న వైద్యులు గర్భిణీ ఆశియాను సరైన పర్యవేక్షణ లేకపోవడంతో తమ పాపను కోల్పోవాల్సి వచ్చిందని




# ఓర్వకల్లు, కర్నూలు, నుంచి విజయవాడకు ప్రతిరోజు విమాన సర్వీసులు

**ఓర్వకల్లు విమానాశ్రయంకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయంగా త్వరలో అధికారిక ప్రకటన**

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 21, (రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లా ఓర్వకల్లు, కర్నూలు,, విమానాశ్రయం నుంచి రాష్ట్ర రాజధాని, అమరావతి, విజయవాడకు ప్రతిరోజు విమాన సర్వీస్ నడపాలని, విజయవాడకు వెళ్లే విమాన ప్రయాణికులకు అణువుగా సమయ లు మార్పులు చేయాలని ఓర్వకల్లు విమానాశ్రయకు గతంలో కేంద్రం ప్రభుత్వం హామీ మేరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని కూరగా త్వరలో అధికారిక ప్రకటన చేస్తామని కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి హామీ ఇచ్చినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు, సోమవారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును,ఎంపీ డాక్టర్ శబరి కలిసి వినతి పత్రం ద్వారా కోరారు, ఈ సందర్భంగా నంద్యాల ఎంపీ



డాక్టర్ శబరి మాట్లాడుతూ రాయలసీమ ప్రజల ఆకాంక్ష మేరకు దేశంలోనే బ్రిటిష్ పాలకులపై తొలి తిరుగుబాటు నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు ఓర్వకల్లు, కర్నూలు ఎయిర్పోర్ట్ కు పెట్టాలని అలాగే నైట్ ల్యాండింగ్ సదుపాయం కల్పించాలని ఓర్వకల్లు కర్నూలు నుంచి విజయవాడకు డైలీ విమాన సర్వీస్ నడపాలని, విజయవాడ విమానానికి ప్రయాణికులకు అణువుగా సమయ మార్పు చేయాలని, కొత్త మార్గం చెన్నై, తిరుపతి, ఓర్వకల్లు కర్నూలు, సోమవారం నుంచి శుక్రవారం, చెన్నై విమాన సర్వీస్ కొనసాగించాలని కేంద్ర పౌర హిమానాయ శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడుకు వివరించడం జరిగిందని అన్నిటిని దృష్టిలో ఉంచుకొని తప్పకుండా చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి తెలిపారు

# భారత గైనకాలజీ వైద్య నిపుణుల సంఘం నంద్యాల శాఖ ప్రారంభం

**. వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ**

**- శాఖ ప్రారంభించిన మాజీ రాష్ట్ర గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ మాణిక్యరావులి**

**. మహిళా వైద్యులు తమ సేవా కార్యక్రమాలు మరింత ముమ్మరం చేయాలి: ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల జూలై 22 (రిపబ్లిక్ న్యూస్) :** ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్యుల జాతీయ సమాఖ్య కు అనుబంధంగా, ఆంధ్రప్రదేశ్ ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్యుల సొసైటీలో భాగంగా నంద్యాల శాఖ ను మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షులు,ఒంగోలు రిమ్స్ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ మాణిక్యరావు ప్రారంభించారు.

నూతన అధ్యక్షురాలుగా ఎన్నుకోబడ్డ డాక్టర్ చిత్తలూరి నాగమణి అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ వసుధ రాణి, కోశాధికారి డాక్టర్ పెసల సునీత ల నిర్వహణలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ మాణిక్యరావుతో పాటు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కర్నూలు వైద్య కళాశాల గైనకాలజీ శాఖాధిపతి డాక్టర్ సావిత్రి, నంద్యాల వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓ.లలిత, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,మాజీ అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు అతిధులుగా పాల్గొని ప్రసంగించారు.



గైనకాలజీ వైద్యుల నంద్యాల శాఖ నూతన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి,డాక్టర్ వసుధ, కోశాధికారి సునీతలతో అతిధులు.

జ్యోతి ప్రజ్వలన చేసి శాఖను ప్రారంభించిన తర్వాత డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ గైనకాలజీ వైద్య నిపుణుల జాతీయ సమాఖ్యలో దేశంలో 345 శాఖలలో 45 వేల మంది గైనకాలజీ నిపుణులు సభ్యులుగా ఉన్నారని,ఇంతవరకు నంద్యాల ప్రసూతి,స్త్రీ వ్యాధి వైద్యులు కర్నూలు జిల్లా శాఖలో సభ్యులుగా ఉన్నారని, నంద్యాల జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో, దాదాపు 100 మంది స్త్రీ వ్యాధి వైద్యులు నంద్యాలలో ఉండడంతో నంద్యాల ప్రత్యేక శాఖను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ శాఖ ద్వారా వారి వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకునే వైద్య సదస్సులు నిర్వహించుకోవడంతోపాటు కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని ఆ గ్రామాల్లోని మహిళలు అందరికీ అవసరమైన పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ రాణి మాట్లాడుతూ తమ సంఘం ద్వారా ఆధునిక వైద్య విధానాలపై వైద్యులకు సదస్సులు నిర్వహించి తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి దోహదం చేస్తామన్నారు. సామాజిక సేవలు కొనసాగిస్తామన్నారు.

డాక్టర్ రవి కృష్ణ,

డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ గెలివి సహదేవుడు మాట్లాడుతూ సామాజిక సేవలు గతం నుంచి కూడా నంద్యాల మహిళా వైద్యులు చేస్తున్నారని,వాటిని మరింత విస్తృతం చేయాలని కోరారు. అదే సమయంలో ఐఎంఏ మాతృ సంస్థని బలోపేతం చేయాలని కోరారు. డాక్టర్ సావిత్రి, డాక్టర్ లలిత మాట్లాడుతూ సంఘం సభ్యుల సంఖ్యను పెంచుకుని ఐక్యతతో బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిధులను నంద్యాల గైనకాలజీ వైద్య నిపుణులు జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు.

**ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్య నిపుణుల జాతీయ సమాఖ్య నంద్యాల శాఖ నూతన కార్యవర్గం:**

అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, కార్యదర్శిగా డాక్టర్ వసుధ రాణి, కోశాధికారిగా డాక్టర్ మద్ది సునీత,సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ నాగరేఖ, డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ హిందూమతి, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ నెట్ల శిల్ప, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ శివ జ్యోతి ,డాక్టర్ జి.అనూష, డాక్టర్ రాధిక, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ రజినీ, డాక్టర్ తనుజ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గురురాజా బ్యాంక్ కోచింగ్ సెంటర్ నందు సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

**సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్**





**నంద్యాల క్రైం, జులై 21, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని గురురాజా బ్యాంక్ కోచింగ్ సెంటర్ నందు విద్యార్థినులకు సైబర్ క్రైమ్ నేరాలపై సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న సందర్భంలో సైబర్ నేరగాళ్లు వాటిని అదునుగా చేసుకొని సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుటం జరుగుతుంది. ముఖ్యంగా ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్, క్రిప్టో, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్, టాస్క్ జాబ్ ఫ్రాడ్ ... ఏపికే, లింక్, మెసేజీ ఫ్రాడ్... ఏఈపిఎస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ మొదలగు రకాలుగా సైబర్ మోసాలు కావున మీరు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడిన వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ టిటోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ సైబర్ క్రైం వెబ్ సైట్లో ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**చదువు మళ్ళీ కొనసాగిద్దాం. బంగారు భవితను నిర్మించుకుందాం".**



**నంద్యాల నూనెపల్లె 21, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ నందు 2025-26 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనవి. చదువు మధ్యలో ఆపేసిన వారికి చనువుకోవడానికి అవకాశం లేదని బాధ పడకండా మళ్ళీ చదువుకోవడానికి అవకాశం కల్పిస్తూ ఈ ఓపెన్ స్కూల్ 2008 వ సంవత్సరములో ప్రారంభమైనది. అప్పటి నుండి ఎస్.పి.జి. ఉన్నత పాఠశాల నంద్యాల లో ఓపెన్ స్కూల్ నిర్వహిస్తున్నారని సోమవారం ఏఐ కోఆర్డినేటర్ యం.ఎఫ్.ఎస్.జీవలత, అసిస్టెంట్ ఏఐ కోఆర్డినేటర్. కె.హేజల్ తెలిపారు. 2025-26 సంవత్సరమునకు అడ్మిషన్లు ఈనెల 30వ తేది వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్ రుసుము చెల్లించి చేరవచ్చును. ఆగష్టు నెల 1 నుండి 15వ తేదీలోపు ఓపెన్ స్కూల్ లో చేరేవారికి వారికి రూ.200/- అపరాధ రుసుముతో అడ్మిషన్లు స్వీకరించబడుతాయి. 2వ శనివారము, ఆదివారము విద్యార్థులకు తరగతులు నిర్వహించబడతాయని వారు తెలియజేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకములు, పాసైన తర్వాత సర్టిఫికెట్లు విద్యార్థుల ఇంటి అడ్రస్ కు గుంటూరు నుండి పంపించడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ తరగతులకు తప్పక హాజరు కావలెనని ఏఐ కోఆర్డినేటర్ ఏం.ఎఫ్.ఎస్.జీవలత, అసిస్టెంట్ ఏఐ కోఆర్డినేటర్. కె.హేజల్ పేర్కొన్నారు.

## రోడ్డు నిర్మాణమునకు శంకుస్థాపన చేసిన వసంత కృష్ణ ప్రసాద్

**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)**మైలవరం నియోజకవర్గం జి కొండూరు మండలం కుంట ముక్కల గ్రామం జాతీయ రహదారి నుంచి కుంటముక్కల గ్రామంలోనికి 1.32 లక్షల నిధులతో పోస్తున్న రోడ్డు నిర్మాణమునకు సంబంధించి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శంకుస్థాపన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# కాగ్న నది నుంచి ఇసుక తరలింపు పర్మిట్లు ఇవ్వద్దు

**నది ఒడ్డున బైఠాయించి గ్రామస్థులు నిరసన**

**సెలవు దినాలలో పర్మిషన్ పై మండిపడ్డ రైతులు**

**భూ గర్భ జలాలు ఎండి పోతున్నాయని ఆవేదన**

**రోడ్డు కు అడ్డంగా గుంత గోతి తవ్విన గ్రామస్థులు**



**యాలాల, జూలై 21 (రిపబ్లిక్ న్యూస్)**
అభివృద్ధి పేరుతో ఇసుక కు హద్దులు దాటి పర్మిషన్ ఇవ్వడంతో నది జలాలు లేక భూ గర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, నది నుంచి ఇసుక తరలింపు కోసం అధికారులు పర్మిషన్ ఇవ్వొద్దని పలు గ్రామస్థుల రైతులు డిమాండ్ చేశారు. సెలవు దినలలో కూడా ఇసుక పరిమిషన్ ఇవ్వడం పై మండిపడుతూ నది రోడ్డు పై గ్రామస్థులు బైటాయించి ఆందోళన చేశారు.
సో మవారం వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలో చోటు చేసుకుంది. యాలాల మండల పరిధిలోనీ విశ్వనాధ్పూర్ , గ్రామస్తులు నది ఒడ్డున కూర్చొని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ,గ్రామస్థులు మాట్లాడుతూ యాలాల మండల పరిధిలోని
గోవిందరావుపేట, విశ్వనాథ్పూర్, పరిసర ప్రాంతాల మీదుగా ప్రవహించే కాగ్న నది నుంచి ఏదేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఇసుక తరలింపుతో నది పరివాహక ప్రాంతంలో ఉన్న పొలాల్లో నీరు అడుగంటిపోయి తమ పంటలకు నీరందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 10 ట్రాక్టర్లు ఐదు ట్రిప్పర్లు ఇసుకను తరలిస్తున్నారని మండిపడ్డారు యాలాల తహసీల్దార్ తన ఇష్టారాజ్యంగా ఎవరికి పడితే వారికి ఇసుక పర్మిట్లు ఇచ్చి నదిని కొల్లగొడుతున్నారని అన్నారు. సెలవు దినాలలో కూడా పర్మిషన్లు ఇవ్వడం ఏమని మండిపడ్డారు. కోపం వచ్చిన రైతులు ఇసుక ను తరలించ కుండా ఉండేందుకు రోడ్డు కు అడ్డంగా గుంత తవ్వినట్లుగా తెలిపారు. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ వర్షాలు లేక నదిలో నీరు చేరలేదని, ఇలా ఇసుక తరలిస్తే మరింత నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉందని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నది నుంచి ఇసుక తరలింపు కోసం పర్మిషన్ ఇవ్వొద్దని పేర్కొన్నారు. ఇచ్చిన పర్మిషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చర్య తీసుకోని పక్షం లో రైతులతో ఎమ్మార్వో ఆఫీస్ ను ముట్టడిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో యాలాల మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ విశ్వనాధ్పూర్ గ్రామ మాజీ సర్పంచ్లు బసవరాజ్, ఆయిల్ రెడ్డి,అశోక్ , గ్రామస్థులు బుర్నపురి నాగప్ప శ్రీనివాస్ రెడ్డి,భాస్కరాచారి, కిషన్ రావు, చందు పటేల్ ,గొల్ల శ్రీనివాస్, నర్సింలు, అజీజ్ , చంద్రప్ప, మరియు మహిళలు విశ్వనాధ్పూర్ గ్రామస్తులు రైతులు తదితరులు ఉన్నారు





# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి**

**ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
నాగల్ గిద్ద మండల పరిధిలోని మొర్గి గ్రామంలోని మాడల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం మాజీ ఎమ్మెల్యే విద్యార్థులతో మరియు పాఠశాల యొక్క ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ కు గల కారణాలు ఏంటని వారిని అడిగి తెలుసుకున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి నారాయణఖేడ్ నియోజకవర్గంలో పలుచోట్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ మరియు వైరల్ ఫీవర్ వచ్చిన పట్టించుకునే పాపాన పోలేరు అని విమర్శించారు. అలాగే ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న విద్యార్థులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యొక్క వైద్యులకు ఎమ్మెల్యే గారు సూచించారు .ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆసుపత్రి సూపర్ రిండెంట్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ బుజ్జి,మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేష్ సెట్, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మాల్గొండ, మాజీ ఎంపీటీసీ ముజామిల్, శ్రీధర్ పటేల్, లక్ష్మణ్ నాయక్, చింటూ నరేష్, సంతోష్ కురుమ, రాములు,ఆసుపత్రి వైద్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయలు తదితరులు ఉన్నారు.



# ఫుడ్ పాయిజన్ ఘటనపై తుది నివేదిక అందిస్తాం

**నారాయణఖేడ్ ఆర్డీవో**

**11 మంది విద్యార్థులు అస్వస్థత**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండలం మోర్గి మోడల్ స్కూల్లో చికెన్ ఫుడ్ పాయిజన్ ఘటనపై ప్రాథమిక విచారణ అనంతరం తుది నివేదికను జిల్లా కలెక్టర్కి అందిస్తామని నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి తెలిపారు. సోమవారం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో అస్వస్థతకు గురైన బాలికలతో మాట్లాడి ఆయన వివరాలు సేకరించారు. వారి ఆరోగ్యంపై ఆరా తీశారు. బాలికలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు

## సంగారెడ్డి జిల్లా లో యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు -జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రావీణ్య హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని చెప్పారు. ప్రతి దుకాణంలో స్టాక్ బోర్డుపై యూరియా నిల్వలను రాయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ పాల్గొన్నారు.

# కూరగాయల పంటల కు కేరాఫ్ అడ్రస్ మహదేవ్ పల్లి.. గ్రామం!

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలము మహదేవ్ పల్లి పేరు చెప్పగానే గుర్తొచ్చే ల్యాండ్ మార్క్ కూరగాయలు. ఎవరినీ అడిగినా ఆ గ్రామం కూరగాయలు పండించే గ్రామమని ఠక్కున చెబుతారు. 3 దశాబ్దాల నుంచి చిన్న, సన్నకారు రైతులు దాదాపు 500 ఎకరాల్లో అన్ని రకాల కూరగాయలు పండిస్తున్నారు. అంతేకాదు ఉల్లి, మిరప నారు కూడా పెంచి విక్రయిస్తారు. సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మార్కెట్లకు వీటిని రైతులు తరలిస్తారు.



# ఘనంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ జన్మదిన వేడుకలు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 21 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం నందు గౌరవనీ యులు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంచి మనిషి, ఎవరినైనా ఆప్యాయం గా పలకరించే వ్యక్తి, కష్టంలో ఉన్నాడని తెలుసుకుంటే పార్టీ లకు అతీతంగా సాయం చేసే వ్యక్తి, కష్టంలో ఉన్నానని ఇంటికి వచ్చే ప్రతి ఒక్కరికి సహాయం చేసే వ్యక్తి, జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధి ప్రదాత, జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధి కోసం అహర్ని శలు కృషి చేస్తున్న గౌరవనీయు లు మన ప్రియతమ నాయకులు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి మా కౌన్సిల్ తరపున, మున్సిపల్, సచివాలయ సిబ్బంది తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణా రావు, మండల రెవిన్యూ ఆఫీసర్ మనోహర్, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, కన్నెబోయిన రామలక్ష్మి, పుసాల పుల్లారావు, ఇర్రి నరసింహారావు, మున్సిపల్, సచివాలయ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసిన భార్య



**వికారాబాద్ జిల్లా జూలై 21 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి నీ సొంత భార్య మామలు హత్య చేశారని గ్రామస్తులు ఆరోపించారు. పోలీసుల అదుపులో కూడా భార్య మామ ఉన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంతాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన రెడ్డిపల్లి వెంకట్ ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కాగా భార్య జయశ్రీ, ఆమె తండ్రి పండరి కలిసి వెంకట్ను హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
విషయం తెలుసుకున్న గ్రామస్తులు నిలదీయగా భార్య జయశ్రీ వారి తండ్రి పండరి ఒప్పుకున్నట్లుగా ప్రాథమిక సమాచారం. దీంతో పోలీసులు భార్య జయశ్రీ నీ , తండ్రి పండరి ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న రూరల్ సీఐ నగేష్, కరణ్ కోట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. అయితే వ్యక్తి హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. గ్రామంలో ఈ సంఘటన కలకలం రేపింది..ఈ మధ్యకాలంలో వరుసగా రాష్ట్ర దేశాలలో భార్యలు భర్తలను హత్య చేస్తున్న సంఘటనలు తో ఈ విషయం కాస్త వైరల్ గా మారింది.



మృతుడు వెంకట్ (ఫైల్ ఫోటో )



భార్య జయశ్రీ (నిందితురాలు)

# 21 జంటలతో రుద్రాభిషేకం

**కొనసాగుతున్న మహా శివ పురాణం**

**రాజస్థానీ మహిళా మండలి ఆధ్వర్యంలో..**



**తాండూరు జూలై 21 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు రాజస్థానీ మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివ మహాపురాణం అత్యంత వైభవంగా కొనసాగుతుంది. గత నాలుగు రోజుల నుండి తాండూరు పట్టణంలోని గగ్రాన్ని గార్డెన్ నందు రాజస్థానీ మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వారి ఆచారం ప్రకారం సోమవారాన్ని పురస్కరించుకొని శ్రావణ సోమవారం సందర్భంగా శివపార్వతుల వివాహ మహోత్సవం శివ మహత్యము కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివుని మహత్యం, వారి ప్రవచనాలను మదన్ మోహన్ స్వామీజీ వివరించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో భాగంగా 21 జంటలు మహా రుద్రాభిషేకం చేసి పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోమహిళ మండలి అధ్యక్షురాలు కిరణ్ మన్మోహన్ సార్దా, కార్యదర్శి వర్షా కైలాస్ సార్దా, కోశాధికారి కల్పన ఆనంద్ రాఠీ, హేమా గోవింద్ సోని, వైజయంతి భగవాన్ దాస్ బూబ్, రాధిక మధుసూదన్ సార్దా, రీతు సంజయ్ సోని, సమాజం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



# పలువురుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నగేష్ గారు, కంజీపూర్ తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ ఓంకార్ గారి తండ్రి గారు, మరియు
కొండాపూర్(మిట్య నాయక్ తండాకు) చెందిన గోవింద గారి అమ్మగారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ,మనూర్ మండలం శెలిగిర గ్రామానికి చెందిన గాలి జనార్దన్ రెడ్డి గారి తండ్రి గారు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన,ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి,వారితోపాటు మాజీ సర్పంచ్ ఏక్ నాథ్ రావు, మాజీ ఎంపీటీసీ ముజామిల్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, లక్ష్మణ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, ప్రేమ్ సింగ్, చింటూ నరేష్, రాజు, విట్టల్, మారుతి, బసప్ప, ధర్మానాయక్, మాణిక్, మోహన్, సుభాష్ వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,నాయకులు గంగారెడ్డి, పెంటయ్య, లక్ష్మణ్ నాయక్, చింటూ నరేష్ తదితరులు ఉన్నారు తదితరులు ఉన్నారు.



## నారాయణఖేడ్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...రేపు నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో మంజూరు చేయించి నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మంత్రి దామోదర రాజనర్సింహ వస్తున్నారని ఆయన రావడమే కాదు నియోజకవర్గానికి ఆ మండల కేంద్రానికి ఎన్ని నిధులు తెస్తున్నారు సమాధానం చెప్పాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్ విజయ్,నాయకులు యాదవరావు పాటిల్, లక్ష్మణ్ నాయక్,సంతోష్ కురుమ,చింటూ నరేష్, ప్రశాంత్ సాగర్, నర్సాగౌడ్, రమేష్, విఠల్,రాములు తదితరులు ఉన్నారు.

## మోడల్ బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్
### భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం పరామర్శ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజవర్గం నాగలిగిద్ద మండలంలోని మోర్గి గ్రామంలో ఉన్న మోడల్ బాలికల హాస్టల్‌లో పదిమంది విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ లక్షణాలు కలగడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన గురించి సమాచారం తెలుసుకున్న లిభీమ్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారాం వెంటనే నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధిత బాలికలను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల చికిత్సపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ప్రభుత్వాన్ని వెంటనే స్పందించి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టళ్లలో పోషణ భద్రత, హైజీన్లో నిర్లక్ష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇలాంటి నిర్లక్ష్యం చేసిన కాంటాక్టను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## చిల్లపల్లికి చెందిన పుట్ట పోచయ్య 30 గోర్లు మృతి..



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సిరిపురంలో పిడుగు పడడంతో అదృష్టవశాత్తు గొర్రెల కాపరి ప్రాణం తృటిలో తప్పింది. స్థానికుల కథనం ప్రకారం.. సోమవారం మంథని మండలంలోని చిల్లపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పుట్ట పోచయ్య సిరిపురం దగ్గర గోదావరి ఒడ్డుకు గొర్రెలను మేపాడానికి వెళ్లగా సాయంత్రం 5 గంటల సమయంలో ఒకేసారి పెద్దశబ్దంతో గొర్రెల మందపైన పిడుగు పడటంతో 30 గోర్లు అక్కడికక్కడే మృతి చెందాయి.అక్కడే ఉన్న గొర్రెల కాపరి పుట్ట పోచయ్య కళ్ళు ఒకేసారి మూతలు పడి స్పృహ కొలిపోయారు. అక్కడే ఉన్న గొర్రెలు మేపుతున్న మరో గొర్రెల కాపరి గంగయ్య వెంటనే వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు వెళ్ళి వెంటనే పుట్ట పోచయ్యను హాస్పిటల్ కి తరలించారు. ప్రభుత్వం వెంటనే పిడుగు పాటుకు గురై 30 గొర్రెల మృతితో దాదాపు రూ. 3 లక్షల పైగ నష్టం జరిగిందని, అ గొర్రెల కాపరి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకొని నష్టం పరిహారం చెల్లించాలని పెద్దపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల మల్లేశం మారం తిరుపతి యాదవ్ వేల్పుల నాగరాజు యాదవ్ జంగ మహేందర్ యాదవ్ మంథని యాదవ సంఘం మండల అధ్యక్షులు పరిశవేన మోహన్ యాదవ్ లు ప్రభుత్వాన్ని కోరారు.

## వర్షాలు, పంటల సాగు, రేషన్ పంపిణీపై సీఎం వీడియో కాన్ఫరెన్స్







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 21 (రిపబ్లిక్ న్యూస్)** వానాకాలం వర్షాలు, పంటల సాగు, సీజనల్ వ్యాధుల నివారణ, రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలపై ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీవో మధుసూధన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.వర్షాల తీరుపై సమీక్షించడంతో పాటు, వానాకాలంలో సాగు పనులు, వైద్యశాఖ చర్యలు, ప్రజలకోసం చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాల పురోగతిపై సీఎం వివరాలు తెలుసుకున్నారు. అధికారులను సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

## పోచమ్మ ఎలనంపుడు ఉత్సవ కమిటీని ఎన్నిక

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 21 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో నిర్వహించ తలపెట్టిన పోచమ్మ ఎల్లనంపుడు ఉత్సవ కమిటీని సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నుకున్నారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులంతా ప్రత్యేకంగా సమావేశమయ్యారు గ్రామంలో మహాలక్ష్మి, భూలక్ష్మి విగ్రహాల పునః ప్రతిష్ట చేయడంతో పాటు పోచమ్మ ఎలనంపుడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అందుకు ప్రత్యేక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాలని సంకల్పించి కొత్త కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా సముద్రాల ఆశోక్ రావు, మాజి ఎంపిపి కొడారి హన్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలువాల రాజేశం ముత్యాల చ%శీ%ద్రశేఖర్ అధ్యక్షుడిగా చొప్పరి చ%శీ%ద్రయ్య, ఉపాధ్యక్షులుగా జుంజిపెల్లి రమేష్, తమ్మడవేణి రవీందర్, బాలసాని లింగయ్య, వెన్నం రమేష్, ప్రధాన కార్యదర్శులుగా పెర్క బానేష్, జుంజిపెల్లి దిలీప్, కోశాధికారిగా అనుమాల సాగర్, కార్యదర్శులుగా ఎలిగేటి రమేష్, పల్లపు ప్రసాద్, కుంభం లక్ష్మణ్ తదితరులను ఎన్నుకొన్నారు

## మిథున్ రెడ్డి పై పెట్టిన కేసు పెద్ద బోగస్ కేసు...
### కుప్పం వైయస్సార్ యువ నాయకులు కృష్ణమూర్తి



**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూలై 21**
ఏమీ ఆధారాలు లేకపోయినా అక్రమంగా అరెస్టు చేద్దామని కూటమి ప్రభుత్వం చూస్తుంది. కూటమి ప్రభుత్వానికి కాలమే సమాధానం చెబుతుంది అన్నారు యువ నాయకులు కృష్ణమూర్తి ప్రజల దృష్టి మళ్లించేందుకు మిథున్ రెడ్డి పై అక్రమ కేసు జరగని లిక్కర్ స్కామ్ ను జరిగినట్లు చిత్రీకరించి.... ప్రజల దృష్టిని మళ్లీంచేందుకే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారు.ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ..ఇంకెంతకాలం ఈ డైవర్షన్ పాలిటిక్స్ జరుగుతుంది అన్నారువైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుప్పం యువ నాయకుడు కృష్ణమూర్తితప్పుడు కేసులకు, అక్రమ అరెస్టులకు భయపడేది లేదని చాటి చెప్తున్నా వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు. కూటమి వచ్చాక తర్వాత అక్రమ కేసులు బనాయించడం జరుగుతున్నది అన్నారు కుప్పం యువ నాయకులు, కృష్ణమూర్తి

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం
## : 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్





**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూలై 21**
కుప్పం పట్టణం షికారి కాలనీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ ప్రజలకు హామీ ఇచ్చారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 11వ క్లస్టర్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం 12వ వార్డు పరిధిలో స్థానిక టిడిపి అధ్యక్షులు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 11వ క్లస్టర్ ఇంచార్జ్ ప్రజల సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలుగు తమ్ముళ్ల దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, ముఖ్యంగా సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. గత టిడిపి హయాంలో రోడ్డుకు అడ్డంగా మురుగునీటి కాలువ నిర్మించారని, అనంతరం అధికారం చేపట్టిన వైసిపి రోడ్డు పనులు చేపట్టక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న మురుగు నీటి కాలువలో పడి స్థానికులు గాయాల పాలైన సందర్భాలు లేకపోలేదని, సమస్యకు పరిష్కారం చూపాలంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్పందించిన 11వ క్లస్టర్ ఇంచార్జి సమాజానికి గురై నడవడానికి వీలు కానీ పరిస్థితిలో ఉన్న బాధితున్ని పరామర్శించారు. స్థానికుల సమస్యలను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుల సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం రైతు విభాగ అధ్యక్షుడు, గంగా భవాని కో బూత్ ఇన్చార్జి, ప్రధాన కార్యదర్శి నవీన్, కె ఎస్ ఎస్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై
# ప్రైవేట్ కేసు వేస్తాం అంటున్న ఉద్యమకారులు




**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్ )జూలై 21**
మదనపల్లిలో ఈరోజు ముఖ్యమైన నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు నా ప్రాణదాత పిటిఎం శివప్రసాద్ గారి స్వగృహం నందు సమావేశమై కార్యాచరణను తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ 26 జిల్లాల్లోని రౌండ్ టేబుల్ సమావేశము అలాగే ప్రెస్ మీట్ మరి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు బుద్ధుని కొండ విషయమై బుద్ధుని తల నరికిన వారిని పై కేసు పెట్టి జైల్లో పెట్టమంటే అది చేయక బుద్ధుని కొండ తల ఎందుకు నరికారు వారిని పట్టుకోండి అని శాంతియుత నిరసన చేస్తే వారిపై తప్పుడు కేసులు పెట్టి వారిని నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని 26 జిల్లాల్లోనూ తెలియజేసి ప్రతి ఒక్కరికి ఈ విషయాన్ని క్షుణ్ణంగా ఆలోచించి ఆగస్టు 17 వ తారీకు చలో మదనపల్లి కార్యక్రమాన్ని జయప్రదం చేయమని అందరికీ తెలియజేయమన్నారు ఈ విషయంగా ఈరోజు సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా స్పందించి ఈ యొక్క విషయంపై అందరూ మాట్లాడి ఉద్యమకారుల పైన తప్పుడు కేసులు పెట్టినటువంటి ఎస్పీ పైన కోర్టులో అతనిపై కేసు వేద్దాం నేషనల్ హ్యూమన్ రైట్స్ కంప్లీట్ చేద్దాం నేషనల్ ఎస్సీ కమిషనర్ మరియు నేషనల్ మైనార్టీ కమిషనర్ అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో సీఎం గారికి డిప్యూటీ సీఎం గారికి, హెూమ్ శాఖామంత్రి గారికి, ఎస్పీ కమిషనర్ గారికి డీజీపీ గారికి అందరికీ కలిసి మెమొరాండం ఇవ్వడం ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఈరోజు గౌరవనీయులు నా ప్రాణదాత పిటిఎం శివప్రసాద్ గారు తెలియజేశారు కాబట్టి రాష్ట్ర నాయకులు ప్రతి ఒక్కరు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయాలని నేను మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఉలగనాథన్ గణపతి

## మహానందంగా సాగిన మహానందీ శ్వర దంపతుల పల్లకీసేవ





**మహానంది, జూలై 21,( రిపబ్లిక్ న్యూస్):** మహానందిలో సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఆలయ ఇంచార్జ్ సూపరింటెండెంట్ పి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు నాగేశ్వర శర్మ, శాంతారాం భట్, అర్జున్ శర్మ , జనార్ధన్ శర్మ,అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. బలిహరణ పూజల అనంతరం ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాల భక్తులు కలిగి సేవలో పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించి తరించారు.

## తెలుగు గంగ కాలవలో
# కొట్టుకొచ్చిన చుక్కల దుప్పి
### - రక్షించిన అటవీ శాఖ సిబ్బంది





**మహానంది, జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):** నల్లమల అడవిలోని చుక్కల దుప్పి తెలుగు గంగ కాలువ లోకి దాహం కోసం వెళ్లగా నీటి ఉధృతికి కొట్టుకొని వచ్చింది. ఆంజనేయపురం-బసవాపురం గ్రామాల సమీపంలోని తెలుగు గంగ కాలువలో కంపచెట్ల మధ్యలో ఉన్న చుక్కల దుప్పిని గుర్తించిన స్థానికులు అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. ఈ మేరకు అటవీ శాఖ సిబ్బంది కిషోర్, మద్దిలేటి స్వామి తదితరులు ఘటనా స్థలానికి చేరుకొని చుక్కల దుప్పిని రక్షించి కాలువలో నుంచి బయటికి చేర్చారు. అనంతరం గాయాలకు చికిత్స చేసి నల్లమల అడవిలో సురక్షితంగా వదిలేశారు.

## సంగారెడ్డిజిల్లా లో ఈ నెల 25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ: జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
జిల్లాలోని అన్ని మండలాల్లో ఈనెల 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ప్రావిణ్య సోమవారం తెలిపారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన కార్డులను అందిస్తామని పేర్కొన్నారు.

## మల్లికార్జున్ ఖర్గేను కలిసిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ చీఫ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై22రిపబ్లిక్ న్యూస్**
ఏఐసీసీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున్ ఖర్గేను ఢిల్లీలో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఖర్గే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటూ తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్ వెంట ఎంపీ సురేష్ షెట్కార్, షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, బొంతు రాంమోహన్, అనిల్ తదితరులున్నారు.